# ఐక్య ఉపాధ్యాయ

సంపుటి 4 ★ సంచిక 7 ★ జూలై 1978




ఉపాధ్యాయులందరికి ఒకటవ తారీకున జీతాలు - ప్రభుత్వ ప్రకటన.

రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

# సంపాదక లేఖలు

## కంటిజెంట్ ఉపాధ్యాయుల లబో-దిబో

పంచాయితీరాజ్ అధీనంలోగల కంటిజెంట్ ఉద్యోగులపట్ల ప్రభుత్వం సవతి తల్లిప్రేమ చూపుతున్నది. గతంలో మున్సిపల్ కంటిజెంట్ ఉద్యోగుల సమ్మె ఫలితంగా వారిని తమిళనాడు ప్రభుత్వోద్యోగుల వలెనే రాష్ట్ర ప్రభుత్వం 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి సర్వీసు కండిషన్స్, ఇతర సదుపాయాలు సమకూర్చింది. కాని పంచాయితీరాజ్‌లోని కంటిజెన్సీ ఉద్యోగుల గోడు వినే నాధులే లేరు. కాన ప్రభుత్వం పక్షపాత వైఖరిమాని వీరికి సమితి క్యాడర్ రద్దుపరచి, మొత్తం జిల్లాక్యాడర్‌పెట్టి, పార్ట్‌టైం సిబ్బందిని ఫుల్ పెన్షన్, టైం స్కేల్స్, డి. ఎ. శెలవు సదుపాయాలు, కుటుంబ సంక్షేమ పథకం, అంత్యక్రియలకుసాయం, మొదలగు సదుపాయాలు సమకూర్చగోరు చున్నాను. ఇది యిలా ఉండగా ప్రాధమిక పాఠశాలల్లోపనిచేస్తున్న కండక్టర్స్‌ల మరణానంతరమో, ఉద్యోగ విరమణానంతరమో, వారి పోస్టులు రద్దుపరచవలసిందిగా ప్రభుత్వాదేశాలు వచ్చాయి. ఇది మరీ దారుణంగా ఉంది. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న యీ స్థితిలో పోస్టుల్ని రద్దుపరచి నోళ్ళుగొట్టడం అన్యాయం. కాన వాటిని తిరిగి కొనసాగింపవలసిందిగా కోరుతున్నాను.

షేక్ సాబ్జాన్, ప్రధాన కార్యదర్శి,
కోటసమితిశాఖ, నెల్లూరుజిల్లా.

నేను 10 సంవత్సరములనుండి ఐ. టి. ఐ. ట్రయినింగయి క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్నాను. నా సర్వీస్ మధ్య కాలంలో నా యస్.ఆర్. పోవటంవల్ల ఒక్క ఇంక్రిమెంట్‌కూడ పొందలేదు. జడ్. పి. వారి అనుమతితో కొత్త యస్. ఆర్. ప్రారంభింపబడి పే ఫిక్సేషన్ ఎట్టకేలకు జరిగినది. నేను మొదట పని చేసిన పాల్వంచ హైస్కూలులో 8ఇంక్రిమెంట్లు, ప్రస్తుతహైస్కూలులో ఒక ఇంక్రిమెంటు శాంక్షన్ అయింది. మా జిల్లాలో టి.టి.సి. కాని వారు ఇంక్రిమెంట్లు తీసుకొనుచుండగా, నాకుమాత్రం టి.టి.సి. కాని నెపంతో క్లారిఫికేషన్ పేరుతో శాంక్షన్ అయిన ఇంక్రిమెంట్లు ఆపివేయటం జరిగింది. ఒకరికి అన్నం మరొకరికి సున్నంలా ఉన్న యీ వైఖరి వలన ఎన్నో ఆర్థిక బాధలకు గురి అవుతున్నానుగాక వెంటనే అందరిలా నాకుగూడ ఇంక్రిమెంట్లు ఎరియర్లు ఇప్పించ గోరుచున్నాను.

ఆర్. సీతారామయ్య, కూనవరం ఖమ్మంజిల్లా.

## బధిరాంధుల పాలనలో — బాధితులు పీడితులు

అర్యా !

నేను విశాఖపట్టణం జిల్లాపరిషత్‌లో సెలక్షనయితిని. నన్ను యించింగిపుట్టుకు ఎలాటు చేయగా సమితివారి ఆర్డరు ప్రకారం పేటుమాలిపుట్టు పాఠశాలలో 17-4-67న జాయినయి పని చేయుచుండగా, 6 మాసములలోపు సర్వీసువున్న టెంపరరీవారిని వేసవి శెలవులకు ముందు పూస్టుచేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం నన్ను పూస్టు చేసిరి. ఏజన్సీలో వేసవి శెలవులు లేవు వర్షాకాలం శెలవులు యిస్తారు. వేసవిలో నేను పని చేయుచుండగానే "దున్న యీనిందంటే దూడను కట్టివేయమన్నట్లు" అక్రమముగా నన్ను పూస్టు చేసిరి. నేను బి.డి.వో.ను కలిసి, అయ్యా యిక్కడ వేసవి శెలవులు లేవు, పైగా నేను డి.యస్.సి. కాండిడేటును అనిచెప్పగా, మీరు పనిచేస్తూ వుండండి పై వారిని కనుక్కొని ఆర్డరు యిస్తాను అని చెప్పారు. 4-5-67 న పూస్టు చేయబడ్డ నాకు 15-5-67 న కంటిన్యూ ఆర్డరు యిచ్చిరి. ఈ మధ్య కాలమునకు బ్రేకు వచ్చినది. అందుచే జీతము నిలుపుదల చేసిరి.

ప్రభుత్వ ఉత్తర్వు మేనేజిమెంటు గుడ్డిదర్బారుగా అమలు జరిపిన కారణముగా ఏర్పడిన బ్రేకు అది. అందుచే నాకు ఆన్ డ్యూటీ యిప్పించి జీతము యిచ్చి రెగ్యులరుగా యింక్రిమెంట్లు యిప్పించమని అధికారులకు దఫదఫాలుగా పెట్టుకున్న దరఖాస్తులు యిప్పటికీ ఫలితాన్ని యివ్వలేదు.

మరియు నా బిడ్డల విద్యా సౌకర్యముల గురించి రిక్వస్టుపై 20-7-72న రిలీవయివచ్చి జాలావుట్టు జిల్లాపరిషత్ హైస్కూలు నందు జాయిను చేసుకొమ్మని కోరగా సదరు పాఠశాల హెడ్మాష్టరు ఏవో కుంటిసాకులు చెప్పినిరాకరించిరి. తిరిగి జిల్లాపరిషత్ వారు నన్ను వెంటనే చేర్చుకొమ్మని యిచ్చిన ఆర్డరు ప్రకారం 10-8-72న జేర్చుకొనిరి. తిరిగి సర్వీసులో మరొక బ్రేకు వచ్చినది.

మేనేజిమెంటు పొరపాట్ల కారణంగా నాకు వచ్చిన బ్రేకు పిరియడులను ఎస్.ఆర్. రూలు 9 (6) 13 ప్రకారం ఆన్‌డ్యూటీ యివ్వవలసివున్నది. అయినా మేనేజిమెంటు నన్ను శెలవు పెట్టు కొనమని ఒకసారి, పైకివ్రాస్తామని మరొకసారి, చెప్పుచూ, కాలయాపన చేస్తున్నారు.

ఇంతకాలముగా నాకు యింక్రిమెంట్లులేక, ఫిక్సేషనులులేక, సీనియారిటీ కోల్పోయి, అతి తక్కువ జీతములో నికృష్టముగా జీవించుచున్నాను. ఎందరికి వ్రాసుకొన్నా అరణ్య రోదనే అయింది. ఏమి చెప్పుకొన్నా చెవిటివానిముందు శంఖనాదమే అయింది.

ఇప్పటికయినా అధికారులు నా మొర విని, ప్రభుత్వము నా సమస్యలు పరిష్కరింపజేసి, పదిసంవత్సరములకు పైబడ్డ నా సమస్యకు న్యాయము కల్గింపకోరుచున్నాను.

బి. ఎ. సైమన్, జాలాపుట్-విశాఖ.

## ఏజన్సీ అలవెన్సు తగ్గింపు జి. ఓ. రద్దు చేయాలి

ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు పొందిన తరువాత చాల కాలమునకు ఎన్నోఆందోళనల ఫలితంగా తుదకు జి.ఓ.యం. యస్. 882 ద్వారా సెప్టెంబరు 1976నుండి పంచాయితీరాజ్ ఉపాధ్యాయులుకూడ ఏజన్సీ అలవెన్సు పొందారు. కాని జి.ఓ. యం. యస్. 107 తేదీ 7-4-78 ప్రకారం ఏజన్సీ అలవెన్సు తగ్గిస్తూ, దానిని అమలు చేయుట ది1-1-74నుండి అని తెల్పుతూ జి. ఓ. వచ్చింది.

ఆ జి.ఓ. ఉద్యోగ వర్గానికి చాల హానికరమైనది. రివైజ్డ్ స్కేల్సుయొక్క ఆర్థికలాభం మే 75నుండి లభించగా ఏజన్సీ అలవెన్సు రికవరీ జనవరి 74 నుండి జరుగుతుందట! కావున జి ఓ. 107 తేది 7-4-78ను వెంటనే రద్దు చేయాలి.

పి. సాంబశివరావు, జనరల్ సెక్రటరీ,
యు టి.యఫ్ సుదిమళ్ళసమితి, ఖమ్మంజిల్లా.

IUV01A139

IKYA UPADHYAYA

Life Subscription 116-00
Yearly ,, 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2
520002

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం:
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 4 జూలై 1978 సంచిక 7

## మొదటి తేదీకి జీతాలు!

సంపాదకీయం

**"ఎయిడెడ్ టీచర్లకు ప్రతినెలా మొదటి తేదీకి జీతాలు!" — ఎంత చల్లని వార్త! అయినా ఎందుకో నమ్మబుద్ధి గావటం లేదు. గతానుభవాలు అటువంటివి!**

కాని....సాక్షాత్తూ విద్యాశాఖా మాత్యులంతటివారు ఇలా ప్రకటనలు చేస్తూ, సమావేశాల్లో వాగ్దానాలు చేస్తూ, సంఘాల రాయబారాలలో హామీలు ఇస్తుంటే మరి నమ్మక యేంజేస్తాము:

అయితే ఎయిడెడ్ ఉపాధ్యాయుల గత అనుభవాల దృష్ట్యా యీ ప్రకటనలు పనికిరానివి కాగూడదని, వాగ్దానాలు వట్టి పోరాదని, హామీలు అడుగంట రాదని మాత్రమే మేము కోరేది.

విద్యారంగంలో బలహీన వర్గాలవారు ఎవరైనా ఉన్నారంటే వారు ఎయిడెడ్ ఉపాధ్యాయులు మాత్రమే. తాడితులు.... పీడితులు....బాధాసర్ప దష్టులు వారే: రాక రాక వచ్చే జీతాలు కట్ ల పేరుతో రాబందులు తన్నుకుపోతుంటే గుడ్లప్పగించి చూస్తూ గుండెలు చెరువులయ్యేది వారికే.

— ఈ నికృష్ట స్థితి పోవాలని, ఉపాధ్యాయ వర్గమంతటినీ ఒకేవిధంగా చూడాలని ఎన్నాళ్ళనుండో యు.టి.యఫ్. పోరాడుతున్నది.

అందరి ఉపాధ్యాయుల్లా ఎయిడెడ్ టీచర్లు కూడా కుటుంబాల్ని పోషించుకోవాలి. బిడ్డా పాపల్ని చదివించుకోవాలి. అనేక యీతి బాధల్ని ఎదిరిస్తూ బ్రతుకు గడపాలి.

మరి మిగిలిన ఉపాధ్యాయులందరికీ నెల చివరి తేదీకి జీతం యిచ్చే ప్రభుత్వం, ఎయిడెడ్ టీచర్లకు కనీసం తర్వాతి నెల మొదటి తేదీకైనా ఇవ్వక పోవటం దారుణం.

ఎయిడెడ్ ప్రైమరీ స్కూళ్ళ నెలసరి లెఖ్ఖలకు, జీతాలకు ముడిపెట్టటం ఇంకా పరమ దారుణం.

విద్యారంగంలో ఎవరికీలేని ఈ నిబంధన ఈ ప్రైమరీ టీచర్ల విషయంలో అమలు జరపటం అర్థరహితం.

జీతాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయంటే....ఆ రిపోర్టులు అందటంలో జరుగుతున్న ఆలస్యమే దానికి కారణమని అధికారులు కుంటిసాకులు చెప్పటానికే అది ఉపయోగపడుతున్నది.

— ఈ అటంకాలన్నిటిని అధిగమించి ఎయిడెడ్ టీచర్లందరికీ ప్రతినెలా మొదటి తేదీకి జీతాలు ఇవ్వాలని విద్యాశాఖా మంత్రి నిర్ణయించటం హర్షింపదగిందే.

కాని నిర్ణయాల్లో ఏలోపమూ వుండదు.

వాటిని అమలు జరిపే ప్రభుత్వ యంత్రాగాన్ని నమ్ముకోవటంలోనే అన్నిచిక్కులూ:

బురాక్రసీకి, రెడ్ టేపిజానికి ఆలవాలంగావున్న ప్రభుత్వ యంత్రాంగం ఓ పాలాన నిర్ణయాల్ని అమలు జరపదు.

దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని తతంగమే అన్నిఆఫీసుల్లో అన్నిస్థాయిల్లో ఎదురవుతున్నది.

దాన్ని సంస్కరించి వాగ్దానాల్ని అమలుపరిస్తేనే విద్యామంత్రిగారిమాట నీటిమూటగాకుండా వుంటుంది.

అప్పుడే మంత్రిగారి మంత్రాంగానికి అర్థముంటుంది.

అప్పుడే వారి ఆవేదనకు సార్థకత ఏర్పడుతుంది.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీవితాలలో అప్పుడే తొలకరి ఉదయిస్తుంది.

అంతేగాకుండా "ఎయిడెడ్ ఉపాధ్యాయులకు చెక్కులద్వారా నేరుగా జీతాలు చెల్లిస్తామని గతప్రభుత్వం యిచ్చిన హామీ, హామీగానేవుంది. దానినికూడా అమలు జరిపితే మోడువారిన ఎయిడెడ్ టీచర్ల జీవితాలు చిగురించటం తథ్యం.

యు.టి.యఫ్. దానికోసం నిలుస్తుంది. సంఘటితశక్తితో సాధించటానికి పూనుకుంటుంది.

ఒక సమీక్ష

# తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలు

శాసనమండలికి రెండు సంవత్సరాల కొకసారి జరుగు ఎన్నికలు యీసారి తెలంగాణావంతు వచ్చాయి. ఉపాధ్యాయ ప్రతినిధు లిద్దరిని, గ్రాడ్యుయేట్స్ నుండి ముగ్గురిని ఎన్నుకోవలసిన సందర్భం వచ్చింది.

వాటిల్లో ఉపాధ్యాయులనుండి ఖమ్మం, వరంగల్, నల్గొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు (తూర్పు నియోజక వర్గం), మెదక్, మహబూబ్‌నగర్, జంటనగరాలు, హైదరాబాద్ జిల్లాలు (పశ్చిమ నియోజకవర్గం) నుండి ఇద్దరు ప్రతినిధుల్ని ఎన్నుకోవాలి.

యు. టి. యఫ్. తూర్పు నియోజకవర్గంనుండి రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జి. లక్ష్మయ్యగారిని, పశ్చిమ నియోజక వర్గంనుండి టాక్టా ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. జ్ఞానయ్యగారిని బలపరచటం జరిగింది.

## అపూర్వ సంచలనం

ఈ ఎన్నికలు రెండు నియోజక వర్గాలలోనూ అపూర్వ సంచలనాన్ని రేకెత్తించాయి. పూర్వమెన్నడూ లేనంతమంది దాదాపు 13 వేలమంది చొ॥న రెండునియోజక వర్గాలలోనూ ఓటర్లుగా నమోదు అయ్యారు. తూర్పు నియోజకవర్గంలో దాదాపు 77 శాతం ఓటర్లు తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం ఎన్నికల ప్రచారం వెళ్ళి ఉపాధ్యాయ వర్గాన్ని సమస్యలపై చైతన్యపరచకల్గింది. ఆ విషయంలో యు. టి. యఫ్ అగ్రగామి పాత్ర వహించిందనటంలో అతిశయోక్తి లేదు.

## శ్రీ లక్ష్మయ్యగారి విశిష్టత

శ్రీ లక్ష్మయ్య గత 15 సం॥లుగా పీడిత ఉపాధ్యాయుల పక్షాన నిల్చి నిర్విరామకృషి సాగించిన కార్యకర్త. నమ్మిన ఆశయాలకు అచంచల విశ్వాసంతో కట్టుబడి నిల్చిన త్యాగజీవి.

ఆయన నామినేషన్ ఓ ఛాలెంజి అయింది. ఇంతవరకు తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గాలలో పోటీకి నిల్చినవారందరు రాజీనామా ఇచ్చి నిలబడటం జరిగింది. కాని లక్ష్మయ్య రాజీనామా ఇవ్వటానికి నిరాకరించి హక్కుగా నామినేషన్ వేయటం జరిగింది. ప్రత్యర్థులు నామినేషన్ త్రోసివేయబడుతుందని కాకిగోల పెట్టారు. అపప్రచారం చేశారు. తనహక్కును కాపాడుకొనే దృఢ దీక్షతో ఆయన నామినేషన్ వేయటం స్క్రూటినిటీలో నిరభ్యరంతరంగా ప్రకటింపబడటం జరిగింది. తన హక్కును కాపాడుకోలేని వారు ఇతరుల హక్కుల్ని ఏ విధంగా కాపాడగలరని ఆయన తనఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయుల్లో చైతన్యస్ఫూర్తిని రేకెత్తించారు. ఇది ఉద్యమచరిత్రలో ఓ కొత్త వెలుగుకు ఉదాహరణ కాగలదు.

## చతుర్ముఖ పోటీ

తూర్పు నియోజకవర్గంలో యు.టి.యఫ్. బలపరిచే అభ్యర్థిగా శ్రీ జి. లక్ష్మయ్య, యస్. టి. యు. ప్రక్షాన శ్రీ జె. ముత్తారెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ పి. రామబ్రహ్మం, పి.ఆర్.టి.యు. తరపున శ్రీ యస్. హిమవంతరావు పోటీ చేయటం జరిగింది. యస్. టి యు చాలాకాలంగా ఏకచ్ఛత్రాధి పత్యం వహించిన యీ నియోజకవర్గంలో మొదటిసారిగా బలమైన పోటీ జరిగింది.

## యు. టి. యఫ్. విశిష్టత

యస్. టి. యు , పి. ఆర్. టి. యు. మేండేట్ యిచ్చి కేండిడేట్లను నిల్పగా యు.టి.యఫ్. తన నిబంధనావళి ప్రకారం అభ్యర్థిని బలపరచటం మాత్రమే చేసింది. రాజకీయమైన ఎన్నికల్లో ప్రజాస్వామిక పద్ధతి అదేనని ఉపాధ్యాయుల దృష్టికి తెచ్చింది. తన ప్రచారాన్నికూడా హుందాగా వ్యక్తిగత దూషణలకు తావివ్వని రీతిలో విస్తృతంగా కొనసాగించింది. తన పాలసీ ప్రచారం మారుమూలలకుసైతం అందించింది. ప్రాంతాలవారీ, మేనేజిమెంటువారీ, కేటగిరీవారీగా ఉపాధ్యాయవర్గం చీలిఉంటే వచ్చే అనర్థాల్ని వివరించింది. పటిష్ట ఐక్యఉద్యమావశ్యకత, ఉపాధ్యాయుల్ని ఎదుర్కొంటున్న సమస్యలు - వాటి పరిష్కారమార్గాలు తేటపరిచింది. తన కృషి రిపోర్టులద్వారా ఉత్తేజపరిచింది.

ఫలితంగా ప్రతిచోటా యు.టి.యఫ్ పట్ల ఉపాధ్యాయుల ఆదరణ, ఆప్యాయత వెల్లివిరిసింది. అప్పటికప్పుడు సంఘ సభ్యులుగా చేరతామని ఎందరో ముందుకు వచ్చారు. వందలాదిమంది ఐక్య ఉపాధ్యాయకు చందాదార్లుగా చేరారు. హక్కుల రక్షణకు ఐక్య ఉద్యమమే ఏకైక మార్గమని అంగీకరించారు.

యు. టి. యఫ్ వెలువరించిన ఎన్నికల ప్రణాళిక, సమస్యల చైతన్యం, ప్రిఫరెన్షియల్ ఓటింగు పద్ధతి, కౌంటింగ్ విధానం ఎందరినో చైతన్యపరిచింది. అన్ని ఓట్లూ వేయాల్సిన అవసరాన్ని యు. టి. యఫ్ విస్తృత ప్రచారంలో పెట్టి అందరూ - అన్ని ఓట్లూ వినియోగించుకునేట్టు తమ హక్కును కాపాడుకునేట్టు చూడగల్గింది.

## దశాల విస్తృత ప్రచారం

వరంగల్లులో కేంద్ర ఎన్నికల కార్యాలయాన్ని స్థాపించి, కేంద్ర ఎన్నికల సంఘాన్ని నియమించటం జరిగింది. అలాగే ప్రతి జిల్లాలో ఎన్నికల కమిటీలు ఏర్పరచి, ఆఫీసులు స్థాపించి ఎన్నికల యంత్రాంగాన్ని కదిలించటం జరిగింది.

ఖమ్మం : శ్రీ పి. సత్యనారాయణ కన్వీనర్‌గా ఎన్నికల కమిటీ ఏర్పడి సమర్థవంతంగా ఎన్నికల ప్రచారం చేయగలిగింది. పలువురు కార్యకర్తలు రేయింబవళ్లు కృషి సాగించి, ముమ్మారు జిల్లా అంతటా పర్యటించి ఓటర్లను కలుసుకొన్నారు. ఉద్యమవాణిని విన్పించి ఓట్లనభ్యర్థించారు. ఎన్నికల సమయంలోనే యల్.యఫ్. ఆఫీసులో జరిగే అన్యాయాన్ని ఎదుర్కోవటం కోసం ధర్నా నోటీసు ఇచ్చి ఉపాధ్యాయులను పోరాటాలకు సిద్ధంచేయటం జరిగింది ఉద్యమంలో ఎన్నికలు ఒక భాగంగా, ఉపాధ్యాయుల వృత్తి భద్రత, సంక్షేమమే ప్రధానధ్యేయంగా సమరాన్నిసాగించి ప్రత్యేకత నిల్పుకోవటం జరిగింది.

వరంగల్ : శ్రీ ఎ. వెంకటస్వామి (కేంద్రఎన్నికలకమిటీ

కన్వీనర్) నాయకత్వంలో శ్రీ సి. హెచ్. లక్ష్మీనారాయణ (జిల్లా ఎన్నికల కమిటీ కన్వీనర్) శ్రీ జి. మల్లయ్య (జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి) శ్రీయుతులు పి. చక్రపాణి వై. జి శౌరయ్య, రాఘవ రావు, రామచందర్, భద్రయ్య, మొదలైనవారి నాయకత్వంలో వివిధ దళాలు జిల్లా అంతటా పర్యటించి ఉద్యమవాణిని విన్పించి ఉపాధ్యాయుల్ని ఉత్తేజ పరిచారు. శ్రీ డి. సూర్యనారాయణ కేంద్ర ఎన్నికల ఆఫీసు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.

**నల్గొండ :** శ్రీ టి. అంజిరెడ్డి (రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు) నాయకత్వాన శ్రీ పి. సత్యనారాయణ (జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి, ఎన్నికల కమిటీ కన్వీనరు), శ్రీ పి. కృష్ణమూర్తి (జిల్లాశాఖ అధ్యక్షుడు), శ్రీ యం. నరహరి (రాష్ట్రశాఖ కార్యదర్శి) శ్రీ యన్. వి. బసవయ్య (ఎన్నికల ఆఫీసు కార్యదర్శి), శ్రీ యి. అప్పారావు, విశ్వనాధంగార్ల ఆధ్వర్యాన వివిధ దళాలు ప్రతి పాఠశాలనీ దర్శించి విస్తృత ప్రచారం చేశారు. కొత్తప్రాంతాలకు ఉద్యమాన్ని వ్యాపింప చేయగలిగారు.

**నిజామాబాద్ :** శ్రీ మైనేని ఆధ్వర్యాన శ్రీ పి. అమరేశ్వరరావు (జిల్లా ఎన్నికల కమిటీ కన్వీనర్, శ్రీ పట్టాభిరామయ్య, శ్రీ వతసారెడ్డి, శ్రీ ప్రసాద్, శ్రీ వై.యల్. నారాయణ, శ్రీ కె. నారాయణరావు, శ్రీ గురుమూర్తి, శ్రీవెంకటేశ్వరరావు (గుంటూరు కార్యకర్తలు) దబులెమ్మె, భరతుడు (తూ.గో. జిల్లా కార్యకర్తలు) విస్తృతంగా పర్యటించి ఐక్య ఉద్యమానికి బలమైన పునాదులు వేశారు. ఉపాధ్యాయుల అపార ఆదరణను పొందేరు. నిజామాబాద్‌లో, బోధన్‌లో కార్యాలయాల్ని నిర్వహించారు.

**ఆదిలాబాద్ :** శ్రీ కె. నారాయణరావు (రాష్ట్ర అధ్యక్షులు) అధ్వర్యాన శ్రీయుతులు వి. సుబ్బారావు(జిల్లాశాఖ అధ్యక్షులు) వి. మధుసూదనాచారి (జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి) యం. వీరారెడ్డి (జిల్లాశాఖ ఉపాధ్యక్షుడు) శ్రీ వి. సూర్యనారాయణరాజు, శ్రీ కె. బ్రహ్మజీ (తూ. గో. జిల్లా) శ్రీ బి. నరసింహారావు (ఖమ్మం) శ్రీ జి. వెంకటరత్నం (కృష్ణ) గార్లు జిల్లా అంతటా విస్తృతంగా పర్యటించి ఉపాధ్యాయుల అభిమానాన్ని చూరగొన్నారు.

**కరీంనగర్ :** శ్రీ ఆర్. రాఘవయ్య (రాష్ట్ర కార్యదర్శి) ఆధ్వర్యాన శ్రీయుతులు డి. రామిరెడ్డి (రాష్ట్ర కార్యదర్శి), యం. కోటయ్య, కె. ఆదినారాయణ, కె. వెంకటరెడ్డి, ఎ. నాగేశ్వరరావు (ప్రకాశం), శ్రీయుతులు యం. పోతరాజు, సి. హెచ్. లక్ష్మీనారాయణ, కె. బక్కయ్య, యం. వి. నారాయణరెడ్డి, కె. నారాయణరెడ్డి, కె. వెంకటేశ్వర్లు, యస్. ఎ సుభాన్ (నెల్లూరు), ఎ. యల్. కాంతారావు, సి. హెచ్. సుదర్శనం (వరంగల్), శ్రీయుతులు ఎ. కృష్ణమూర్తి, సి. హెచ్. వెంకయ్య, జి. కొమరుల్లారెడ్డి, వి. ఆనందం, వి. బాబూరావు, డి. బక్కయ్య, రాజయ్య, తిరుపతయ్య (కరీంనగర్) దళాలుగా జిల్లా అంతటా పర్యటించి ఉద్యమ వాణిని విన్పించి ఓట్ల నభ్యర్థించారు.

## మహిళా దళం

శ్రీమతి సీతాకుమారి నాయకత్వాన శ్రీమతి శకుంతల తదితరులు దళంగా కూడి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో విస్తృత ప్రచారం చేశారు.

అలాగే అభ్యర్థి శ్రీ జి లక్ష్మయ్య ఆరు జిల్లాలు విధివిరామం లేకుండా పర్యటించి అవకాశ విధానాలు ఎండగట్టి, అభ్యుదయ మార్గాలు వివరించి, అధ్యాపకుల ఆశాజ్యోతిగా, ఉపాధ్యాయుల హృదంతరాళాలలో యు. టి యఫ్. వాణి చొప్పించారు.

ఇంతేగాక వందలాది కార్యకర్తలు బస్సులపై, సైకిళ్ళపై, కాలినడకతో శ్రమకోర్చి పయనించి, నిద్రాహారాలు మాని చేసిన ప్రచారం, చూపిన చొరవ, పట్టిన దీక్ష ఉపాధ్యాయుల్ని ఆకట్టుకొన్నది. ఫలితంగా వేలాది ఉపాధ్యాయులు యు.టి యఫ్ పట్ల తమ అభిమానాన్ని వెల్లడించారు. ఐక్య ఉద్యమంపట్ల తమ ఆప్యాయత ప్రకటించారు.

కాని యీ ప్రచారం కరుడుగట్టిన సంకుచిత భావాలను సమూలంగా కదిలించలేక పోయింది. మేనేజిమెంటు వారి రెచ్చగొట్టబడిన సెంటిమెంట్‌ను తొలగింపలేకపోయింది. అధికారబలాన్ని పూర్తిగా అదమాయించలేక పోయింది. అందువలన యీ ఎన్నికలలో అపజయాన్ని పొందింది.

యు.టి.యఫ్.కు ఎన్నికలే పరమావధిగాదు. ఉద్యమ కార్యక్రమాలలో అదొక భాగం. ఆ దృష్టితో చూస్తే ఐక్యఉద్యమవాణి మూలమూలలకు విన్పించింది. యు.టి యఫ్. పతాక అన్నిప్రాంతాలకు పయనించింది. యు.టి.యఫ్. పోరాట కార్యక్రమాలు అధ్యాపకుల అంతరాంతరాల్లో శాశ్వత స్థానాన్ని పొందగలిగాయి. ఉద్యమ విస్తృతికి ఎనలేని అవకాశాలు ఏర్పడ్డాయి.

## ఓటింగు వివరాలు – మొదటి ఓట్లు

మొత్తం ఓట్లు = 13,044, పోలయిన ఓట్లు = 10 209, చెల్లని ఓట్లు = 344

గెల్పటానికి రావల్సినవి = 5,105

మొదటి రౌండులో శ్రీ లక్ష్మయ్య 1474, శ్రీ ముత్తారెడ్డి 2459, శ్రీ రామబ్రహ్మం 2205, శ్రీహిమవంతరావు 3727 వచ్చాయి రెండవ రౌండులో శ్రీ ముత్తారెడ్డి 2826, శ్రీ రామబ్రహ్మం 2626, హిమవంతరావు 4210 మూడవ రౌండులో శ్రీ ముత్తారెడ్డి 3520, శ్రీ హిమవంతరావు 4863 ఓట్లు వచ్చాయి

చివరికి శ్రీ యస్. హిమవంతరావు మెజారిటీ ఓట్లతో నెగ్గినట్లు ప్రకటింపబడ్డారు.

తెలంగాణా పశ్చిమ నియోజకవర్గంలో స్టేట్ టీచర్స్ యూనియన్ అభ్యర్థి శ్రీ శ్యామసుందరావు మూడవ రౌండులో నెగ్గేరు.

## అ భి నం ద న లు

ఈ ఎన్నికల కార్యక్రమంలో సహకరించిన మిత్రులకు, అపూర్వదీక్షతో కృషిచేసిన కార్యకర్తలకు, విరాళాలందించిన దాతలకు, అభిమానించిన ఓటర్లకు, అందరికీ ఐక్యఉద్యమ పక్షాన ఇదే మా అభివందన లందిస్తున్నాము.

---

## శ్రీ డి. వీరభద్రరావు అకాల మరణం

పిఠాపురానికి చెందిన సీతారామాంజనేయ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ, జీవిత చందాదారుగా ఇటీవలనే నమోదయిన శ్రీ డి. వీరభద్రరావు 11–7–78 న అకాల మరణానికి గురయ్యారు.

తీవ్ర దుఃఖానికి లోనయిన వారి కుటుంబానికి మా సానుభూతి తెల్పుతూ గాఢ సంతాపాన్ని వెల్లడిస్తున్నాము. సం॥

# వార్తాప్రపంచం

## సిగ్గుచేటు

"ప్రతినెలా ఒకటవ తేదీనాడు ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలను చెల్లించకపోవటం సిగ్గుచేటనీ, పుష్కలంగా నిధులున్నప్పటికీ ఇలాజరగటం సహించరాని విషయమ"ని మే 7న కాకినాడలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ బి. వెంకటరామారెడ్డి ప్రకటించారు.

## విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తి

"విశ్వవిద్యాలయాల చట్టంలో 1976 లో చేసిన సవరణలవల్ల విశ్వవిద్యాలయాల అధికారాలకు భంగం వాటిల్లిందని, విశ్వవిద్యాలయ సంస్థలు ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయటానికి ఈ చట్టాన్ని తగినవిధంగా సవరించటం అవసరమని కాకతీయ విద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. వెంకట్రామయ్య మే 7న వరంగల్లులో అధ్యాపకుల ఫోరం నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సుకు అధ్యక్షత వహిస్తూ అన్నారు. విద్యాసంస్థలలో అధ్యాపకులకు తగిన ప్రాతినిధ్యాన్ని కల్పించాలనీ, విశ్వవిద్యాలయ సెనేట్, సిండికేటులలో అధ్యాపకులకు శాఖలవారీగా ప్రాతినిధ్యాన్ని కల్పించాలని కూడా ఆయన అన్నారు.

## మనదేశంలో వైద్యం

ప్రపంచంలోని పేద దేశాల్లో ప్రముఖ స్థానం ఆక్రమిస్తున్న మనదేశంలో మందుల ధరలు మాత్రం సంపన్న దేశాల్లో ఉన్న ధరలకంటె రెండు మూడు రెట్లు అధికంగా ఉన్నాయి. ధరలు అధికంగా ఉండటమేగాక ఆధునిక ఔషధాలు కేవలం 20 శాతం మాత్రమే జనానికి అందుతున్నట్టు హాథీ కమిషన్ చెప్పింది.

యోగ్యతగల డాక్టర్లు సాలీనా నాల్గు వేలమంది తయారై సదుపాయాలు లేక నిరుద్యోగులుగా నున్నారు.

సంపన్న దేశాలలో సాలీనా ఖర్చులో 20 లేక 30 శాతం ప్రజారోగ్యానికి కేటాయింపు అవుతుండగా మనదేశంలో ప్రభుత్వరంగపెట్టుబడిలో 2.5శాతం మాత్రమే యీపద్దుకు కేటాయిస్తున్నారు.

## జూనియర్ లెక్చరర్లకు తాత్కాలిక సాయం

జూనియర్ లెక్చరర్లకు నెలకు రు. 50 ల చొప్పున తాత్కాలిక సాయం మంజూరుచేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు మంజూరు చేసింది. ఈ సంవత్సరం ఏప్రియల్ 1 నుండి ఈ సహాయం అమలు జరుపుతారు.

ఒకే అర్హతలుగలిగి, ఒకేమోస్తరు పనిచేస్తున్న వారందరికీ వేతనాలు ఒకేస్థాయిలో ఉండాలన్న ప్రాతిపదికపై తమ వేతనాల స్కేళ్ళు సవరించాలని, తమకుకూడా యు.జి సి. స్కేళ్ళు వర్తింపజేయాలని కోరుకుంటున్న జూనియర్ లెక్చరర్లకు ఈ తాత్కాలిక సాయం తృప్తిని కలిగించటం లేదు.

# కవితలు గేయాలు!

## విద్యావనమాలి!

— శ్రీ సూదా కోటేశ్వరరావు,
వెల్దుర్తి, గుంటూరుజిల్లా.

ప్రతి బడీ — ఓ పూదోట
ప్రతి విద్యార్థీ — ఓ పూమొక్క
దానికి నీ వొక మాలివి ;
తీర్చిదిద్దు మేధావివి ;
వాని పెంపుకై నీవు నిరతం
శ్రమింతువు త్రికరణశుద్ధితో.
మట్టిని సారవంతమొనరించి
మొక్కకు శక్తినందింతువు.
నవలువేసి, కొనలుదేలి
పైరుగాలి పరవశించు
విరబూచిన విరులజూచి
'ఆహో ! నా భాగ్యమ్మ'ని
ఆనంద తన్మయుడవౌదువు ;
ఆత్మతృప్తి నింపుకొందువు ;

## నేను మనిషిని!

కె. యు. వి. సాగర్
విడుమోలు, కష్ణాజిల్లా.

ప్రానునై పుట్టలేకపోయాను
చల్లని గాలి, నీడ ఇవ్వడానికి
చేనునై పుట్టలేకపోయాను
పంట అందించేందుకు
కోడినై పుట్టలేకపోయాను
వేకువనే మేల్కొలిపేందుకు
పాడినై పుట్టలేకపోయాను
పా లివ్వడానికి
ఎద్దునై పుట్టలేకపోయాను
బరువు బండి లాగటానికి
అద్దమై పుట్టలేకపోయాను
అందం చూపటానికి
చివరికి సుద్దనై పుట్టలేకపోయాను
నల్లబల్లపై నింపటానికి
మనిషి జన్మ ఎత్తినందుకు
మరెంత పనిచేయాలి నేను ?

సీరియల్_5

# అభినవ నీతిచంద్రిక

(బ్రెయిన్ వాష్)

— మైనేని వెంకటరత్నం

ఆ రోజు పత్రికలో ఓ సంచలనవార్త వచ్చింది.

దానితో చైతన్యసదన్‌కివచ్చిన టీచర్లలో అందోళనచెలరేగింది

"ఓ పత్రికా విలేకరి బి.ఏ. చదువుతున్న వందమంది కుమారీ మణుల్ని మీరు ఏ వృత్తి అవలబించే వాళ్ళని వరిస్తార"ని ఇంటర్వ్యూ చేశాట్ట ఢిల్లీ నగరంలో.

"డాక్టర్....ఇంజనీరు....కలెక్టర్....యాక్టర్....కండెక్టర్!" ఇలా వచ్చాయట జవాబులు.

అదేం ఖర్మో....ఒక్కళ్ళంటే ఒక్కళ్ళు "టీచర్" అని అనలేదట!"

ఉపాధ్యాయ వృత్తి దుస్థితి ప్రతిబింబిస్తూ బ్లాక్‌గట్టి మరీ ప్రకటించారుపత్రికాధిపతులు....ఆకర్షణీయంగా....ఆఇంటర్వ్యూను.

అది చదివే సరికి కారం రాసుకున్నట్టయింది అక్కడి వాళ్ళందరికీ.

"పంతుళ్ళు.... బ్రతకలేని బడి పంతుళ్ళు!

పంతులిగిరీ అన్నిటికంటె చులకనయిపోయింది సమాజంలో" ఆవేదన వెళ్ళబుచ్చాడు చౌదరి.

"ఇక యీ ఆడపిల్లలకి పెళ్ళిళ్ళయినట్టే!" – వ్యాఖ్యానించాడు లోకయ్య.... హాస్యధోరణిలో.

"ఔరా.... యీ స్వతంత్ర భారతంలో....అదీ ముప్ఫయేళ్ళ గడిచింతర్వాత....జాతి నిర్మాతలని ఓ ప్రక్క ఆకాశానికెత్తే సమయాన....పంతులికి....బడి పంతులికి ఇంత దుర్గతా? ఆఖరికి ఆడంగులకు కూడా లోకువైపోయామా? – నాటక ఫక్కీలో వాపోయాడు శాస్త్రి.

అందరిలో ఆందోళన!

ఆత్మగౌరవమూ....అహమూ దెబ్బతిన్న అదోదిగులు!

'ఏమయింది....అంతా షేక్‌స్పియర్ మొఖాలు పెట్టేరు!'– అడిగేడు విష్ణుశర్మ....అప్పుడే హాల్లోకివచ్చి.

'చూడండి!' – అంటూ ఎర్రసిరాతో అండర్‌లైన్ చేసిన సమాచారాన్ని గురువుకి చూపేరు శిష్యులు....నిరాసక్తిగా.

వాళ్ళ దిగులు అర్థమయింది విష్ణుశర్మకు.

అటునుంచి నరుక్కు రావాలని తన అనుభవాలు చెప్పటం మొదలెట్టేడు.

*   *   *

అది మారు మూలనున్న ఓ కుగ్రామం

అక్కడ టీచర్‌గా జాయిన్ కావటానికి వెళ్ళేను ముప్ఫయేళ్ళ క్రితం.

రచ్చ బండమీద జడ్డిగం వేసుకొని రేలాతు చుట్టలు గుప్పు గుప్పు మనిపిస్తూ పిచ్చాపాటీ మాట్టాడుకొంటున్నారు పెద్దరెడ్లు.

నా తెల్ల బట్టల్ని చూసి....చుట్టలార్పి చెవుల్లో బెట్టుకొని,.... సగౌరవంగా లేచి విలబడ్డారు.

"కరణంగారి యిల్లెక్కడ?"

నా ప్రశ్నవిని "రండి రండి" అంటూ దారితీశాడు ఓ పెద్ద తలపాగా ఆయన.

మిగిలినవాళ్ళు ఆవెనకే బయల్దేరేరు.

ఆవూళ్ళో కొత్తగా స్కూలు ప్రారంభించారు. నేనే తొలి సారిగా టీచర్‌గా జాయిన్ కాబోతున్నాను. కరణం నుండి ఛార్జి తీసుకుని డ్యూటీలో చేరమని అధికారులు ఆర్డర్ జారీచేశారు.

సంగతివిని కరణం మర్యాదచేశాడు. మజ్జిగతేట యిప్పించాడు.

"ఏమండోయ్: అంజిరెడ్డిగారూ! వీరు మనపాఠశాలలో పని చేయటానికి వచ్చిన పంతులుగారు!– వీధివాకిట్లో ఆగిపోయిన పెద్దలకు పరిచయం చేశాడు కరణం.

అంజిరెడ్డి ఆ వూరి పంచాయతీబోర్డు ప్రెశిడెంటు

ఊరిపెద్ద! – నమస్కారం పెట్టెను.

అదివరకున్న భయభక్తులూ, మర్యాదభావం ఆ పెద్దల ముఖాల్లో అదృశ్యమయింది. దానిస్థానే నిర్లక్ష్యం!

'వస్తా'మంటూ వెనుదిరిగారు పెద్దలు.

'బడిపంతులా.... ఆ తెల్లగుడ్డలు చూసి కోర్టు అమీనా యేమోనని తత్తరలాడేను........ ఇంకానయం!'

పోతూ వాళ్ళనుకొంటున్న మాటలు కరణంతోపాటు నాకూ విన్పించాయి.

'నాకంటె బిళ్ళ బంట్రోతంటేనే వీళ్ళకు గౌరవం!' చివుక్కుమంది మనసు.

"చదువూ సంస్కారంలేని బైతులు. వీళ్ళ పిల్లలనే మీరు సరిదిద్దాల్సింది!" – కర్తవ్యం గుర్తుకుతెస్తూ ఊరడించాడు కరణం.

—అదీ నా మొదటి అనుభవం....పంతులుగిరిలో.

ఆ అధికారమూ....ఆదాయాలూ లేవు కాబట్టే పంతుల గిరీ అంటే అలుసు ఏర్పడింది సమాజంలో.

ఉన్నతమైన మన స్థానాల్ని తక్కువ జీతాలు ఇవ్వటం ద్వారా కించపరిచి హీన పరిచారు బ్రిటిష్‌వాళ్ళు.

ఆ స్థితే ఇప్పటికీ కొనసాగుతున్నది.

స్వతంత్రం వచ్చినా నల్లదొరలుకూడా ఆ విధానాన్నే కొనసాగిస్తున్నారు.

బానిస ప్రవృత్తి నెదిరిస్తున్న మనం స్టేటస్ కోసం కూడా పోరాడుతున్నాం

ఈ వ్యవస్థలో డబ్బునుబట్టే గౌరవంగాబట్టి సముచిత జీతాలివ్వాలని ఆదోళన చేస్తున్నాం.

ఉపాధ్యాయవృత్తిలో తక్కువజీతాలుగాబట్టే సమాజంలో.... తలిదండ్రులూ.... మేధావులైన యువతీయువకులూ ఇటువైపు ఆకర్షింపబడటం లేదు.

ఎక్కువ జీతాలిచ్చి స్టేటస్ పెంచమనండి.

అందరూ ఈ వృత్తివైపే ఆకర్షింపబడతారు.

అప్పుడు పత్రికలో పడినట్లుగాక ప్రతి యువతీ 'టీచర్.... టీచర్....టీచర్' అని ఎన్నుకొనేది.

అసలు కిటుకు అది

దానికి దిగులుపడి యేంలాభం:

మంచి బ్రతుక్కి సంఘటిత శక్తితో పోరాటమే మార్గం!

—అంటూ హితోపదేశంచేసి సహచరుల దిగులు వదిలించాడు విష్ణుశర్మ.

# జీవిత చందాలు



202. శ్రీ యస్. వి గోపాలరెడ్డి
పొలమూరు, తూ. గో. జిల్లా



220. శ్రీమతి జి. యం. సరోజినీబాయ్
అనపర్తి, తూ. గో. జిల్లా



223. శ్రీ జి. లోహిదాస్,
వి. ఆర్. పురం ఖమ్మంజిల్లా,
కుమార్తెలు చి॥ శ్రీదేవి, అరుణశ్రీల
శుభాకాంక్షలతో.



227. శ్రీ సి. హెచ్. వి. రామరాజు
మంచిలి, ప. గో. జిల్లా



238. శ్రీ యం. సుదర్శనాచారి
ఎల్లికల్లు, మ. నగర్ జిల్లా



239. శ్రీ డి. వీరభద్రరావు
పిఠాపురం, తూ. గో. జిల్లా



240. శ్రీ పి. వెంకటయ్యగౌడ్
తూముకొండ, మ. నగర్ జిల్లా



241. శ్రీ పేర్న హనుమంతరావు
పర్చూరు, ప్రకాశంజిల్లా



242. శ్రీ యర్రా భిక్షం
కరక్కాయలగూడెం, నల్గొండ జిల్లా



246. శ్రీ యస్. వి. వి. సత్యనారాయణ
ద్రాక్షారామం, తూ. గో. జిల్లా



247. శ్రీ యన్. ఏంజెస్
అమలాపురం, తూ. గో. జిల్లా



254. శ్రీ ఏనుగు సుబ్బారెడ్డి
కొండారెడ్డిపల్లి. నెల్లూరుజిల్లా



255. శ్రీ. పి. సూరిబాబు 41
రేలంగి, ప. గో. జిల్లా



256. శ్రీ సి. వి. వి. రామనాధశర్మ
డి. కుముదవల్లి, ప. గో. జిల్లా



257. శ్రీ బి. వి. రామదాసు
కొప్పవరం, తూ. గో, జిల్లా



260. శ్రీ ఐ. యన్. యన్. మూర్తి
లక్కవరం, తూ. గో. జిల్లా

243. శ్రీ పి.వి.యస్.ఆర్. సుబ్బారావు, పాలగుమ్మి
244. శ్రీ జి సుబ్బారావు, ముక్తేశ్వరం, తూ. గో.
245. శ్రీ కె. సత్యనారాయణ, గుత్తెనదీవి, తూ. గో.
248. శ్రీ కె. గణపతిరావు, అమలాపురం, తూ.గో.
249. శ్రీ టి వి.వి. సత్యనారాయణరావు తోలేరు, ప. గో.
250. శ్రీ టి. జయదర్శనం, బాపూజీపురం, ప.గో.
251. శ్రీ సిహెచ్. అప్పారావు, పిఠాపురం, ప గో.
252. శ్రీ డి. నరసింహాచారి, కల్వకుర్తి, మ. నగర్
253. శ్రీ వి. శ్రీపతిస్వామి, నిజామాబాద్
258. శ్రీ వి. నారాయణస్వామి, సిద్ధాంతం ప.గో. జిల్లా
259. శ్రీ కె. సత్యనారాయణ, ,, ,,



261. శ్రీ వై. సీతారామ చంద్రరావు,
ఈదరాడ, తూ. గో. జిల్లా

# మనము మన ఆరోగ్యము



# అకు పంక్చర్

అకుపంక్చర్ వైద్య పద్ధతుల వర్ణన క్రీ. శ. మూడోశతాబ్దం నుంచీ చైనాలో కనిపిస్తున్నది. శరీరంమీద కొన్నిచోట్ల చర్మాన్ని నొప్పి కలుగకుండా సూదులతో గుచ్చే నేర్పు (అకుపంక్చర్ అర్థం అదే) ను వైద్యంలో అంగీకరించినది సోవియటులోనూ, పాశ్చాత్య దేశాలలోనూ కూడ ఇటీవలి సంవత్సరాలలోనే.

కొన్ని కొన్ని వ్యాధులూ చర్మంమీద కొన్ని ప్రదేశాలూ పరస్పర సంబంధం కలిగి పనిచేస్తాయని అకుపంక్చర్ చరిత్ర చెబుతుంది. మన శరీరంమీద అకుపంక్చర్ కేంద్రాలు 700 వరకు వైద్యులకు తెలుసు. వానిలో కొన్ని నాడులు, కండరాల వ్యవస్థకు సంబంధించినవి. కొన్ని శరీరంలోపలి భాగాలకు సంబంధించినవి. ఇవన్నీ కూడ పరిసర ప్రభావాలకు అత్యధికంగా ప్రతిస్పందన చూపుతాయి. ఈ ప్రదేశాలలో చర్మోపరితలం యితరత్రా కన్న తక్కువ వైద్యుతిక ప్రతిఘటన వుంటుందని స్పష్ట పడింది. వ్యాధిగ్రస్తమైన శరీరాంగానికో కండరానికో సంబంధించిన స్థలంలో యిది మరీ తక్కువగా వుంటుంది. రోగలక్షణాల్నీ, దానికి సంబంధించిన స్థలాల్నీ గుర్తించేందుకు యిది చాలా సాయపడుతుంది, ఈ ప్రదేశాలలో చికిత్స చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి.

సన్నని సూదుల్ని ఒకటి లేక రెండు మిల్లిమీటర్ల లోతుకి— ఒక్కొక్కప్పుడు 10 మిల్లీమీటర్ల వరకూకూడ దింపుతారు. రోగికి ఉడుకు అనిపిస్తుంది. శరీరం బద్దలయి పోతున్నట్లుంటుంది. ఒక్కొక్కప్పుడు కీళ్ల వాతం లక్షణాలు కనిపించవచ్చు. కాని సూదిగుచ్చిన నొప్పి మాత్రం కనిపించదు.

“హఠాత్తుగా తొమ్మిదేళ్ల క్రితం నాకు రాడిక్యులిటిస్ (వెన్నుపాము నరం మొదలు–ముఖ్యంగా లోపలి నరం మొదలు వాయడం) వచ్చింది. త్వరలోనే తగ్గిపోతుందిలే అనుకున్నా. హాస్పిటలులోని ఫిజియో–థెరప్యూటిక్ విభాగంలో చికిత్సపొందాను. కానిరెండేళ్లలో వ్యాధి బాగాముదిరిపోయింది. బాధతో మెలికలుతిరిగిపోయాను. ఇంచుమించు కాళ్లు కదపలేదు. కాని అకుపంక్చరు నాలుగు తడవలయ్యాక చాల బాగుపడింది. రోగం తగ్గిపోయినట్లే అనిపిస్తుంది.”

అకుపంక్చర్ వలన మానవుని మెదడులో కలిగే ప్రభావం రోగ నివారణకు కారణమని చిరకాలం స్పెషలిస్టులు అభిప్రాయపడ్డారు. కాని జంతువులమీద చేసిన పరిశోధనల ఫలితంగా ఆ ఊహ తప్పు అని తేలింది. శరీర ధర్మాలమీద రిఫ్లెక్సు (బహిః ప్రేరణ ఫలితంగా నాడీ కేంద్రం నుంచి వచ్చిన ప్రతిస్పందన)

ప్రభావ ఫలితాలని అర్థం అయింది. తన రోగ నివారణకై సూదితో గుచ్చుతున్నారని జంతువుకు అర్థం కాదుగదా. శరీర ధాతువులలోకి జారబడి ఆ సూది వందలాది రిసెప్టర్‌లకు చురుకు పుట్టిస్తుంది. ఆ రిసెప్టర్‌లు మెదడుకి సంకేతాల నందజేస్తాయి. ఇది దానికి సంబంధించిన శరీర రక్షణ శక్తుల్ని, క్రమస్థితి కారక శక్తుల్ని క్రియా పరం చేస్తుంది.

ఆ విధంగా అకుపంక్చరు నాలుగు తడవలు చేసే సరికి పూర్తిగా వ్యాధి నయం అయింది. తరువాత రడిక్యులిటిస్ రోగులందరికీ సంప్రదాయకంగా ఉపయోగించే ఔషధాలు యివ్వకూడదు. కొన్నిటి వలన కొందరికి (పార్శ్వ) దుష్ఫలితాలు కలుగుతాయి. ఉదాహరణకి–రక్తపు పోటు చటుక్కున పడిపోతుంది. పైగా యీవ్యాధి రెండు మూడు నెలలుంటుంది. అన్నాళ్లూ రోగి పక్కమీదనే వుంటాడు. రోజూ చికిత్స, బాధా నివారకాలతోబాటు అనేక ఔషధాల సేవనం తప్పదు.

ప్రపంచం మొత్తంమీద తీసిన లెక్కల్నిబట్టి రడిక్యులిటిస్ చికిత్సాకాలం అకుపంక్చర్ వలన సగానికి తగ్గిపోతుంది. అయితే వ్యాధి తిరగబెట్టకూడదనేదేం లేదు. ప్రత్యేకించి ఫ్లూవచ్చేక తిరగబెట్టవచ్చు. అయితే అకుపంక్చర్‌చికిత్స ఎన్నిమార్లేనా చెయ్యవచ్చు నెప్పి వుండదు.

ఒక ప్రసిద్ధ శస్త్రచికిత్సకుడు ఈ మధ్య చిక్కుల్లోపడ్డాడు. ఆయనవద్ద పనిచేస్తున్న సీనియర్‌నర్సు తీవ్రమైన బ్రాంకయిటిస్ అస్త్మావలన 40 ఏళ్ళ వయస్సుకే రిటైరవుతూంది. ఆఖరుమారు అపరేషన్ గదిలో వుండగా ఆమె వ్యాధి ప్రకోపించింది.

“అకుపంక్చరు ప్రయత్నిస్తే ఎల్లావుంటుంది” అన్నారొకరు అనుమానిస్తూనే.

ఇది జరిగి నాలుగేళ్ళయింది. ఆ నర్సు ఆ వ్యాధిమాటకూడా మరిచిపోయి మామూలుగా పనిచేసుకుంటుంది. చిత్రమేమంటే సూది గుచ్చిన కొద్ది నిముషాలలో ఆమె వ్యాధి నయమయింది.

రోగిని ఆపరేషన్ గదిలోకి తెస్తారు. ఆపరేషనుకు ముందు డాక్టరు ఎడమ చేతి వేళ్ళు రోగి ముఖాన్ని తడుముతాయి. కంటికి కనిపించని చికిత్సా కేంద్రాల కోసం అన్వేషణ. తరువాత బహు సున్నితంగా సూదులు గుచ్చుతాడు. రోగి కళ్ళుతెరిచేవుంటాడు. నిద్ర మందులేవీ యివ్వరని ఆయనకు ముందే చెప్పేస్తారు. ఇక సర్జను తనపని ప్రారంభిస్తాడు....

అపరేషన్ జరిగేక కలిగే బాధల్ని తొలగించడానికై మత్తు మందులకు బదులు అకుపంక్చర్ వుపయోగింపవచ్చును. ఒక ఉదాహరణ: ఒకామెకు శస్త్రచికిత్స అనంతరం భుజ కండరాలలో వాపు వచ్చింది. కొంచెంకదిలించినా విపరీతమైనబాధ. కాని సూదులుగుచ్చిన అయిదు నిముషాలలో ఆమెబాధ తగ్గిపోయింది. మార్ఫియిన్ యిస్తే కూడ బాధ తగ్గుతుంది. కాని అకుపంక్చర్ నిరపాయం. బాధా నివారణయే కాకుండా శరీరం పుంజుకునేటట్లుచేసి త్వరలో తేరుకొనేందుకు సాయపడుతుంది.

“అకుపంక్చర్ వలన నిద్రపోవడం జరగదు. రోగికి నొప్పి వుండదు. చూస్తుంటాడు. వింటూంటాడు. ఏం జరుగుతుందో తెలుస్తుంది. పొగ తాగడంవలన నష్టాల్ని గురించి పెద్దప్రచారం జరుగుతున్నా పొగతో వాతావరణం కలుషిత మవుతూనే వుంది. కొందరు రోగులకు అకు పంక్చర్ చికిత్స రెండు మూడు సార్లు చేశాక చాల మందికి గుణం కనిపించింది. పొగతాగడంతోపాటు వుండే రుచిభేదం చాలమందికి మారింది. కొంతమందికి పొగ తాగాలనే వాంఛ చచ్చిపోయింది. కొందరికి క్రమంగా తగ్గింది.

# ప్రశ్నోత్తరాలు

## శ్రీ యమ్. రాయన్న,

అధ్యక్షుడు, యు.టి.యఫ్. గుంటూరుజిల్లా శాఖ.

ప్రశ్న : ఒక ఎయిడెడ్ సెకండరీ స్కూలులో హెడ్మాష్టరు పోస్టు ఖాళీ వచ్చినప్పుడు, అందులో హెడ్మాష్టరుగా నియమించబడు వారికి ఉండవలసిన యోగ్యతలేవి ?

జవాబు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మెమోరాండం నెం. 88 జి.1/69 ఎడ్యుకేషన్ 12-8-1969 లోని (1)వ షరతును పరిశీలించండి. అందులో "that a menimum service of 7 years as B. Ed. Assistant in a secondary school is necessary for the post of the Head-master In Aided Secondary School in addition to pass in the Special Account Test of Headmasters" అని యున్నది.

ప్రశ్న : దానిని డైరెక్టు రిక్రూటుమెంటు ద్వారా నింపవలెనా ? లేక అదే మేనేజిమెంటు క్రింద పనిచేస్తున్న బి. యిడి. అసిస్టెంట్లకు ప్రిఫరెన్సు ఇచ్చి నింపవలెనా ?

ప్రశ్న : ఈ మెమొరాండంలోని (2) వ షరతులో "That the senior-most among the B Ed assistants possessing the above qualifications and working under same management if available shall be prferred in filling up post of the Hed master" అనియున్న ఆదేశమును పరిశీలించండి. అంతేగాక "that the derect recruitment shall be resorted to only when persons under item (II) are not avalable" అని డైరెక్టురిక్రూట్‌మెంటు విషయంలో మూడవ షరతులోనున్న ఆదేశమును కూడా పరిశీలించండి.

## శ్రీ కాకర్ల వెంకటరాజు, సామర్లకోట తూ॥గో॥జిల్లా

ప్రశ్న : నేను సామర్లకోట మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూలు రిటైర్డు హెడ్మాష్టరును. నా పెన్షను మంజూరు అధికారియైన, డి. ఇ. ఓ. గారు, నా హెడ్మాష్టరు డ్యూటీ అలవెన్సు రూ. 15/-లతో కలసిన మొత్తంమీద నా పెన్షను లెక్కించి మంజూరు చేసి ఎ. జి. ఆఫీసునకు పంపగా, వారు యీ రూ. 15/-లను తగ్గించి వేసి, మిగిలిన మొత్తముమీద పెన్షను నిర్ణయించారు. ఇది ప్రభుత్వ ఉత్తరువులకు అనుగుణ్యమైన చర్యయేనా ? న్యాయం పొందుటకు మార్గం చెప్పండి.

జవాబు : కాదు - ప్రభుత్వ ఉత్తరువులకు అనుగుణ్యమైన చర్యకాదు - ఆడిటర్సుగా బాధ్యత నిర్వహిస్తున్న ఎ. జి. ఆఫీసులో యెందుకు యీ పొరపాటు దొర్లినదో విచారించండి. జి. ఓ. ఎం. యస్. నెం 3372 ఎడ్యుకేషన్ తేది 31-10-1961 ద్వారా కమ్యూనికేటు చేయబడిన "ఆంధ్రప్రదేశ్ టీచర్సు కంట్రిబ్యూటరీ ప్రావిడెంటు ఫండు - కమ్ - పెన్షను మరియు గ్రాట్యూటీ రూల్సు 1961 3 వ చాప్టరు, 14 వ నిబంధనక్రింద "Headmasters allowonce shall be treated as post of pay for porposes of pension and gratuity" అనియున్న ఆదేశము మేరకు మీ హెడ్మాష్టరు డ్యూటీ అలవెన్సు రూ. 15/-లు కలుపుకొన్న మొత్తముమీద మీకు పెన్షను మంజూరు చేయవలసియుంది. మీ డి ఇ. ఓ గారి ఆఫీసు ద్వారా ఎ. జి. ఆఫీసు దృష్టికి యీ విషయమును తెచ్చి న్యాయమును పొందండి.

## శ్రీ యన్. నాగమల్లేశ్వరరాజు, దొండపాడు, కృష్ణాజిల్లా

ప్రశ్న: నేను దొండపాడు పి. యస్. ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టరుగా పనిచేస్తున్నాను. ఈ గ్రామములో ఖాళీవచ్చిన బ్రాంచి పోస్టుమాష్టరు పోస్టునకు నేనుగూడ దరఖాస్తు పంపినాను. పాఠశాల నిర్వహణ టైము, బ్రాంచి పోస్టాఫీసు నిర్వహణ టైములు ఒకే కాలములో గాకుండా డిఫరెంటు కాలములలో నున్నను, నా పర్మిషను దరఖాస్తుపై మా బి. డి. ఓ. గారు పర్మిషను యిచ్చుటకు నిరాకరిస్తూ అందుకు కారణముగా నాటీచింగు బాధ్యతలకున్యాయము జరుగదనితెలిపారు. బి.డి.ఓ గారి చర్య సహేతుకమైనదేనా ? తెలియజేయండి.

జవాబు : మీ బి. డి. ఓ గారి యీచర్య రీజనబుల్‌గా లేదు. పాఠశాల టైములు, బ్రాంచి పోస్టాఫీసు టైములు ఒకే కాలములో గాకుండా డిఫరెంటు కాలములలో నున్నప్పుడు పాఠశాలలోని మీ కృషికి అన్యాయము జరుగదు - జి. ఓ. యం. యన్. నెం 437 ప్లానింగు మరియు లోకల్ అడ్మినిస్ట్రేషను తే 7-4-1962 ద్వారా కమ్యూనికేట్ చేయబడిన, పంచాయితీ సమితుల, జిల్లాపరిషత్తుల ఉద్యోగాల పర్సనల్ కాండక్టు రూల్సులోని 7 (9) (డి) ఆదేశము మేరకు మీ సమితి విద్యాశాఖ విస్తరణాధికారిగారితో సంప్రదించి, మీ సమితి స్పెషలాఫీసరుగారు పర్మిషను మంజూరుచేయ అధికారమును కలిగియున్నారు. మీ బి.డి.ఓ.గారి ద్వారా తిరిగి స్పెషలాఫీసరుగారికి పర్మిషను మంజూరు దరఖాస్తు పంపి న్యాయమును పొందండి.

## శ్రీ బొల్లవరపు జోసెఫ్, దొడ్డిపట్ల, కృష్ణా జిల్లా.

ప్రశ్న : నేను కైకలూరు రేంజి, దొడ్డిపట్ల సి. యస్. ఐ. ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టరును. రిటైరుమెంటునకు సంబంధించిన వయస్సు సమస్యమీద, నేను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయసిద్ధికొరకు దాఖలుచేసిన రిట్ పిటీషను మీద, నన్ను సర్వీసు నుండి తే 30-6-78 న రిటైరు చేయకుండా తిరిగి తాము ఆర్డరు జారీచేయువరకు సర్వీసుతో నిలుపుదలచేస్తూ తే. 28-6-78 న స్టే ఆర్డరు మంజూరుచేసి యున్నారు. నాకు హైకోర్టు తిరిగి ఉత్తరువులు జారీచేయువరకును జీతమును పొందు అవకాశం ఉన్నదా లేదా ? తెలియజేయండి.

జవాబు : కోర్టు స్టే లో ఉన్న ఉపాధ్యాయుల విషయములో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మెమోరాండము నెం. 1315-హెచ్ 1/70-2 తే. 30-6-70 లో "They should be treated as regularly continued teachers and paid salaries on the period of work" అని ఆదేశించి యున్నారు. ఈ విషయములో పశ్చిమ గోదావరి డి. ఇ. ఓ. వివిధ మేనేజిమెంట్లు ఉపాధ్యాయులను గురించి వారి ఆఫీసు ఆర్.డి. నెం. 285-సి. 2/68 తే. 17-7-68 నాటి లెటరుద్వారా ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖా డైరెక్టరు గారికి "I presame that all categeries of tha workinig under various managements who

filed writs and get stay orders from the High Court can be paid salaries till finalisation of the with petitions or till further orders which ever is earlier" అని వారి నమ్మకమును తెలియజేసినప్పుడు విద్యాశాఖ డైరెక్టరుగారు వారి ఆఫీసు ఆర్.సి. నెం. 5135 సి. 2/1/68 తే. 8-8-68 ద్వారా ఆ నమ్మకమును అంగీకరిస్తూ "The District Educational officer West Godavary Eluru is informed that this presumption expressed in hisletter cited is confirmed" అని ఆదేశించారు. ఈ ఉత్తరువుల దృష్ట్యా మీరు యేనెలకానెల జీతములను పొందగలరు. ఈ ఆదేశములను మీ మేనేజిమెంటుల ద్వారా మీరేంజి డి.ఐ. మరియు జిల్లా విద్యా శాఖాధికారుల దృష్టికి వెంటనే తీసుకొనివచ్చి జీతములను పొందండి.

**ఎ. సూర్యారావు,** గెద్దనపల్లి, తూ. గో. జిల్లా.

ప్రశ్న : నేను పి. యస్. ఎలిమెంటరీ స్కూలులో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాను. 1974 సం॥ జనవరిలో బి. ఏ. పరీక్షలో ఉత్తీర్ణుడనైతిని. నేను శాసనమండలి పట్టభద్ర నియోజక వర్గములో ఓటరుగా నమోదు అగుటకు అవలంబించవలసిన విధానమును తెలియజేయండి.

జవాబు ; ఈ విషయములో ప్రభుత్వము గతములో జారీ చేసిన ప్రెస్ నోటులో 4వ సూచన క్రింద "For inclusion in roll of a Grrduatets Constituency a graduate need not attach to the application original degree deploma etc, అనియును "It is enough if along with his opplication in form 18, he Produces any satisfactory evidence in support of the statement in para 2 the application'. అనియును "A reference to his entry in the previons electoral rool to the list of registered graduates of a University etc will be sufficient evidence అనియును ఉన్న సూచనల క్రింద మీ రడిగిన విధానముంది. పరిశీలించండి.

ప్రశ్న : ఈ గ్రాడ్యుయేటు నియోజకవర్గములో ఓటరుగా ఎన్ రోలు అగుటకు ఉండవలసిన యోగ్యత లేవి ?

జవాబు : ఈ ప్రెస్ నోటులో 2వ సూచన క్రింద ఓటరుగా నమోదు కావలసిన క్యాండిడేటును దృష్టిలో పెట్టుకొని (i) "He should be ordinarily resident in the constituency' అనియును (ii) "He should have been on atleast a period three years before the qualifying the date either a graduate of university in the tehitory of India or in possion of any of the qualifications notified by the State Government as eqivalent that of graduate" అనియును ఉండవలసిన యోగ్యతలను తెలియజేశారు. పరిశీలించండి.

**శ్రీ పి. డి. విక్టర్,** కైకలూరు, కృ. జి.

ప్రశ్న : జిల్లా సెలెక్షను కమిటీలచేత ఎంపిక చేయబడిన ఉపాధ్యాయ అభ్యర్థులను, మా కైకలూరు పంచాయితీ సమితిలో టెంపరరీ ఉపాధ్యాయులుగా నియమించినారు - ఇది సమంజసమైన చర్యయేనా ? వివరించండి.

జవాబు : కాదు సమంజసమైన చర్యగాదు-రెగ్యులరు అప్పాయింటుమెంటు కొరకు జిల్లా సెలెక్షను కమిటీలచేత ఎంపిక చేయబడిన ఉపాధ్యాయ అభ్యర్థులను మీ పంచాయితీ సమితిలో టెంపరరీగా నియమించుట ఉచితముగా లేదు - ఈ విషయములో జి. ఓ. యం. యస్. నెం. 625 పంచాయితీ తే 27-5-1965 లో "The Government also direct that the temporery qualified teachers should be replaced by regulor candidats selected by the District selection committees" అని జారీచేసిన ఆదేశమును పరిశీలించినపుడు వీరు రెగ్యులరు అప్పాయింటుమెంటు కొరకు ఎంపిక చేయబడిన అభ్యర్థులని, వీరిని టెంపరరీగా నియమించరాదని స్పష్టము కాగలదు.

ప్రశ్న : వీరికి జి. ఓ. యం. యస్. నెం. 112 ఎడ్యుకేషన్ తే 16-2-74 లోని ఆదేశములను వర్తింపజేసి, ప్రపోర్షనేట్ వెకేషను జీతములు బట్వాడాచేయుట సమంజసమైన చర్యగాదని అభిప్రాయపడుచున్నాను. మీ అభిప్రాయమును తెలియజేయండి.

జవాబు : మీ అభిప్రాయము సరైనది. ఈ విషయములో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా డైరక్టర్ గారి ఆర్. సి. నెం. 301 జి 2/65 తే 1-6-67 నాటి ప్రొసీడింగ్సు (2)వ అయిటము క్రింద "Teachers who were selected by the District Selection Committee and who attended the school on the last working day before the closure of the schools for summer vacation but not attended the schools after reopening day of the schools for summer vacation can be paid vacation salary though they do not report themselves to duty on the re-opening day of the schools after summer vacation provided they have discharged the duties if any entruted them' (viz. valuation of answer papers etc.) అని యున్న' ఆదేశముమేరకు వారికి పూర్తి వెకేషను జీతము బట్వాడాచేయాలి తప్ప టెంపరరీ టీచర్లవలె ప్రపోర్షనేట్ వెకేషను జీతములు బట్వాడా చేయరాదు.

---

## ఉపాధ్యాయుల సమస్యలపట్ల
## వి.ఆర్.పురం సమితి బి.డి.ఓ. నిర్లక్ష్య వైఖరి

చిరకాలం నుండి ఉపాధ్యాయుల్ని వేధిస్తున్న అపరిష్కృత సమస్యలపై పలుమార్లు సంఘ ప్రతినిధులు బి.డి.ఓ. దృష్టికి తెచ్చి సంప్రతింపులు జరిపినా మాటల్లో సానుభూతి చూపడం తప్ప ఆచరణలో తొంటిచెయ్యి చూపడం సర్వసాధారణమైపోగా ఫిబ్రవరిలో మేనేజిమెంటుకు ధర్నా నోటీసు ఇవ్వడం జరిగింది. దానిపై అధికారులు సమన్వయ సమావేశం జరిపి సమస్యా పరిష్కారానికి సుముఖత చూపేరు.

కాని మళ్ళీ ఎప్పటి నిర్లక్ష్యమే ప్రదర్శితమయింది. ఆపైన రాయబారం వెళ్ళిన ఉపాధ్యాయ ప్రతినిధుల్ని హేళనగా మాట్లాడటం పరిపాటి అయింది,

1968కి ముందు రావలసిన ఇంక్రిమెంటల్ ఎరియర్స్ ఇస్తాం చూస్తాం అనటం తప్ప ఉపాధ్యాయుల కిచ్చింది లేదు. అలాగే షెడ్యూల్ కులాల బాలబాలికల కిచ్చిన స్కాలర్‌షిప్ చెక్కులు 31-3-78 లోగా బ్యాంకుల్లో మార్చకపోవటం వలన అవి మురిగి పోయినట్లు తెలుస్తున్నది,

ఈ విధంగా ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించవద్దని, దానికి హద్దు ఉన్నదని అధికారులు వేసవిశలవుల లోపల పెండింగ్ సమస్యల్ని పరిష్కరించనిచో ఉపాధ్యాయులు ప్రత్యక్ష చర్యకు సిద్ధంకావాలని సమితి యు.టి.యఫ్. శాఖ విజ్ఞప్తి చేసింది.

# రిటైర్ అయినవారికి కమ్యూటేషన్ పెన్షన్ పద్ధతి

శ్రీ యన్. వి. బసవయ్య, ఉపాధ్యక్షుడు, గుంటూరుజిల్లా యు. టి. యఫ్.

ఏ ఉద్యోగిఅయినా ప్రభుత్వానికి తన శక్తియున్నంతవరకు సేవచేయగలడు. ఆ ఉద్యోగి కొంత కాలపరిమితి వరకు సమర్థవంతంగా పనిచేయగలడనీ, తదుపరి పనిచేయటం కష్టమనీ, పనిలో సామర్థ్యం తగ్గుననే భావంతో రిటైర్‌మెంట్ వయసును నిర్ణయించారు.

మొదట ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పెన్షన్ సౌకర్యముండేది. ఉపాధ్యాయ సంఘాల ఆందోళన ఫలితంగా 1964 కు పూర్వం రిటైరయి బ్రతికున్నవారికి కొద్ది మొత్తంగా నెలకు రు. 10, 20 లుగా ఫిక్స్‌చేశారు. 64 తర్వాత రిటైర్ అయినవారికి "$\frac{\text{సర్వీసు}}{120}$ $\times$ ఆఖరిరోజు జీతం" అనే సూత్రం అమలుపరిచారు. ఈ 120 అనే అంకె ఎవరి బుర్రలో పుట్టిందో, ఎందుకో ఎక్కడా వివరణలేదు.

ఉద్యమాలు అభివృద్ధిచెంది, చైతన్యంతో ఆందోళన చేసిన తర్వాత లిబరలైజ్‌డ్ పెన్షన్ స్కీమ్ అమలుపరచటానికి 1969 లో శ్రీ బ్రహ్మానందరెడ్డి వాగ్దానం చేశారు. కాని ఆ వాగ్దానం చాలాకాలం కాగితాలమీదే ఉంది. మళ్ళీ ఆందోళన చెలరేగిన తర్వాత శ్రీ శరీన్ ప్రభుత్వం ఆ పథకాన్ని 1973 నుండి లెక్కించునట్లూ, 1974 నుండి ఆర్థికలాభం పొందునట్లూ అర్డర్లు జారీచేసింది.

ఈ లిబర్‌లైజ్‌డ్ పెన్షన్ పథకంవల్ల ఉద్యోగులకు కొంత వెసులుబాటు కల్గింది. (1) మనం స్వయంగా చెల్లించే పి. యఫ్ ను మాత్రం 4 శాతం వడ్డీతో తిరిగి యిస్తారు. ఇందులోనూ మనకు అన్యాయమే జరిగింది. ఇతరులకు $8\frac{1}{2}$ శాతం వడ్డీ యిస్తూ ఉపాధ్యాయులకు మాత్రం 4 శాతమే నిర్ణయించారు. యు. టి. యఫ్ అందరిలా వడ్డీశాతం పెంచాలని డిమాండ్ చేయగా అధికారులు పి. యఫ్ వారికి వ్రాసి సరిచేస్తామని ఈ మధ్య చెప్పేరు. (2) బోనస్‌కి బదులుగా గ్రాట్యూటీ యిస్తారు. మన సర్వీసు ఎన్ని సంవత్సరాలుంటే అన్ని $\frac{1}{2}$నెలల జీతం గ్రాట్యుటీ వస్తుంది. కాని 33 సం॥ల సర్వీసు వరకే పరిమితి విధించారు. మనసర్వీసు 35 సం॥లున్నా 33 సం॥లకే లెక్కిస్తారు. ప్రభుత్వోద్యోగులకు ఈ మధ్య అదనపు సౌకర్యాలు వచ్చాయి. వారికి 25 సం॥ల సర్వీసు పూర్తయితే 30 సం॥లుగా నిర్ణయిస్తారు. అలాగే ఫామిలీకొరకై గ్రాట్యూటీలో 2 నెలల జీతం మినహాయించే నిబంధనను వారికి రద్దుచేశారు. ఆ సౌకర్యాలు, ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని యు. టి. యఫ్ జూన్ 24, 25 తేదీలలో విద్యామంత్రిగారితో జరిగిన సమన్వయ సమావేశంలో కోరింది. దానికి వారు తమ సుముఖత వెల్లడించారు. (3) మూడోది పెన్షన్ సౌకర్యం. ప్రస్తుత నిబంధనల ప్రకారం రిటైర్ కాబోయేముందు పది నెలల సగటు జీతం $\times \frac{\text{సర్వీసు}}{80}$ని పెన్షన్‌గా నిర్ణయిస్తారు. ఆ పెన్షన్ అర్డరులోనే ఉద్యోగి చనిపోతే, అతని భార్యకు ఎంత ఇవ్వాలో, మైనర్లయిన బిడ్డలకు వయస్సులను బట్టి ఏయే సం॥ల నుండి ఎంతెంత ఇవ్వాలో నిర్ణయిస్తారు.




(4) మన పెన్షన్‌లో $\frac{1}{3}$ భాగము (కమ్యూట్) అమ్ముకోవచ్చు ఈ సౌకర్యాన్ని రిటైరైన ప్రతి వారూ ఉపయోగించు కోవచ్చు. కమ్యూట్ చేయగా మిగిలిన పెన్షన్ భాగం 35 రు.లకు తగ్గరాదు. అనగా ఒకరిపెన్షన్ నెలకు రు. 45 లు అనుకొంటే $\frac{1}{3}$ వంతు రు. 15 అమ్ముకొంటే మిగిలేది రు. 30 లు మాత్రమే. అప్పుడు నిబంధన ప్రకారం 35 రు.లు పెన్షన్‌గావుంచి మిగిలిన రు. 10 లు మాత్రం కమ్యూట్ చేయటానికి అనుమతి నిస్తారు. మనం రిటైర్ అయిన తర్వాత 84 సం.ల వయస్సు వచ్చేలోగా ఎప్పుడైనా కమ్యూట్ చేసుకోవచ్చు. రిటైర్‌అయిన తర్వాత ఒక్క సంవత్సరం లోగానే కమ్యూటేషన్‌కు దరఖాస్తు పెడితే మెడికల్ సర్టిఫికెట్ అక్కర లేదు. ఆ తర్వాత మెడికల్ సర్టిఫికెట్ కావాలి.

మనం కమ్యూట్ చేసిన విలువకు దరఖాస్తు చేసేప్పుడుగల వయస్సునుబట్టి క్రింద యిచ్చిన టేబుల్ ప్రకారం ఆ మొత్తాన్ని ఒకేసారి యిస్తారు. మనం చనిపోయినా ఆ మొత్తం విషయంలో ఏ విధంగానూ మినహాయింపు ఉండదు. అంటే ప్రభుత్వ రికవరీ ఉండదు. భార్యా బిడ్డల పెన్షన్‌లలో కూడా ఏ రకమయిన కోతలూ ఉండవు

ఇప్పటి నిబంధనలబట్టి మన రిటైర్‌మెంట్ వయసు 55సం॥లు రిటైర్ కాగానే సంవత్సరం లోపుగా పెన్షన్ ఫిక్స్‌అయి వచ్చేట్టు మనం చూసుకోవాలి. (యు.టి.యఫ్. రిటైరైన రోజునే పెన్షన్ అర్డరు, గ్రాట్యూటీ చెక్కు ఇవ్వాలని డిమేండ్ చేస్తున్నది. ఒకవేళ ఇవ్వటానికి ఆలస్యమైతే ఇచ్చేదాకా టీచర్‌ని కంటిన్యూ చేయాలని, టీచర్ బ్రతుకును గాలిలో దీపం చేయరాదని కోరుతున్నది.) అప్పుడు మన వయస్సు 56 సం॥లుగా ఉంటుంది. ఒక ఉద్యోగి పెన్షన్ రు. 300 లుగా నిర్ణయించారనుకొందాం. $\frac{1}{3}$ వంతు $=$ 100 రూపాయలు. వెంటనే సబ్ట్రజరరీలో ఆఫీసులో కమ్యూట్ చేయటానికిగల ఫారం పూర్తిచేసి దరఖాస్తును ఆ సబ్‌ట్రెజరీ ద్వారానే పంపాలి. అది ఎ. జి. ఆఫీసుకు వారి ద్వారా చేరుతుంది. సంవత్సరం దాటితే మనం దరఖాస్తులో సూచించిన చోటగల మెడికల్ ఆఫీసర్‌కు ఆ దరఖాస్తును పంపుతారు. ఆయన మన ఆరోగ్య స్థితిని పరీక్షించి, బాగానే ఉన్నదని సర్టిఫికెట్

వ్రాసి మరల ఎ.జి. ఆఫీసుకు పంపుతాడు. ఎ.జి. ఆఫీసువారు దాన్ని డి.యి.ఓ ఆఫీసుకు పంపుతారు. డి.యి.ఓ ఆఫీసులో $\frac{1}{3}$వంతు = 100 రూపాయలు ఫిక్స్ చేసి మళ్ళీ ఎ.జి. ఆఫీసుకు పంపుతారు. అక్కడి నుండి కమ్యూట్ చేసిన సొమ్ము ఇచ్చే ఆర్డర్లు వస్తాయి. ఈతతంగమంతా పూర్తయ్యేసరికి యీ రెడ్ టేపిజం రోజుల్లో సామాన్యంగా యేండ్లూ పూండ్లూ గడుస్తాయి. అందుకని ఉద్యమం ద్వారా వెంట వెంటనే కాగితాలు కదిలేట్టు చూసి మనం దీన్ని సాధించుకోవాల్సిఉంది.

పై ఉదాహరణ ప్రకారం 56 సం॥ వయస్సులో కమ్యూట్ చేసిన సొమ్ము ఎంత వస్తుందో చూద్దాం. పెన్షన్ రు. 300 అయితే 1/3వంతు నెలకు రు. 100 కమ్యూట్ చేసుకోవచ్చని పైన ఉదహరింపబడింది. నిబంధనల ప్రకారం క్రింద టేబుల్ ఇవ్వబడింది. దాన్ని పరిశీలించండి. మనం కమ్యూట్ చేసిన విలువకు దరఖాస్తు చేసేప్పుడు గల వయస్సునుబట్టి అన్నిరెట్లతో హెచ్చించి ఆమొత్తాన్ని ఒకేసారి ఇస్తారు. క్రింది టేబుల్ ప్రకారం 56 వ సం॥ వయస్సుగాన 137.04 రెట్లుఇస్తారు. అంటే 100 × 137.04 = 13704రు॥లు ఒకేసారి మనకిస్తారు. మిగిలిన పెన్షన్ రు. 200 లు మనకు జీవితాంతం వస్తుంది. కమ్యూట్ చేసిన పైకం మనమేమి చేసుకున్నా ఎవరికీ సంబంధంలేదు. చనిపోయినా భార్యకిచ్చే పెన్షన్‌కుగాని, బిడ్డలకిచ్చే పెన్షన్‌కుగాని ఏ కోతా ఉండదు.

ఈ విషయాన్ని ప్రతి కార్యకర్తా గుర్తుంచుకోవాలి. మనం కమ్యూట్ చేసే ప్రతిఒక్క రూపాయికి ఇచ్చేరెట్లు 137.04. అంటే ఒకే రూపాయికి రు. 137.04 లు ఇస్తారు.

వాలంటరీ రిటైర్‌మెంట్‌ను ప్రభుత్వేతర టీచర్లకుకూడా వర్తింపజేయాలని, యు.టి.యఫ్. ప్రభుత్వాన్ని డిమేండ్ చేసింది. అర్ధర్లిస్తామన్నారు. ఆవిధంగా స్వచ్ఛందంగా రిటైర్ అయ్యేవారికి కూడా (50 సం.లు దాటినవారికి) స్పష్టంకావటానికి ఆ వయస్సు నుండి క్రింద టేబుల్ ఇవ్వబడింది.

| టీచర్‌వయస్సు | ఇచ్చే కమ్యూట్ రేట్లు |
|---|---|
| 50 సం॥ | 159_00 |
| 51 ,, | 155_40 |
| 52 ,, | 151_92 |
| 53 ,, | 148_20 |
| 54 ,, | 144_60 |
| 55 ,, | 140_76 |
| 56 ,, | 137_04 |
| 57 ,, | 133_20 |
| 58 ,, | 129_36 |
| 59 ,, | 125_52 |
| 60 ,, | 121_56 |
| 61 ,, | 117_72 |
| 62 ,, | 113_76 |
| 63 ,, | 109_80 |
| 64 ,, | 105_84 |
| 65 ,, | 102_00 |
| 66 ,, | 98_04 |
| 67 ,, | 94_20 |
| 68 ,, | 90_37 |
| 69 ,, | 86_64 |
| 70 ,, | 82_92 |

## చందా దారులకు – కార్య కర్తలకు

1. పత్రిక మీకు చేరిన వెంటనే మీ అడ్రసు ప్రక్కగల చందా నెంబరు డైరీలో నోట్ చేసుకోండి.

2. అడ్రసు మార్పులుగాని, పత్రిక అందకపోవడం గురించిగాని వ్రాసేటప్పుడు విధిగా **చందా నెంబరు** తెలుపండి- లేనిచో పరిశీలింపబడవు.

3. చందాదారులు అడ్రసు విడి అక్షరాలతో, పిన్ కోడ్‌తో వ్రాయండి.

4. కార్యకర్తలు డూప్లికేటులో అడ్రసుల లిస్టులు పంపిన, నంబర్లు యిచ్చి ఒకటి పంపగలం.

5. పత్రిక సొమ్ము యం. ఒ. చేయువారు ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, ఆకులవారివీధి విజయవాడ_2 అడ్రసుకు పంపండి. యం. ఒ. కూపను క్రింద మీ పూర్తి అడ్రసు వ్రాయడం మరచిపోకండి.

6. సంఘం సొమ్ము యం. ఒ. చేయువారు ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆకులవారివీధి, విజయవాడ_2 అడ్రసుకు పంపండి.

7. పత్రిక సొమ్ము బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పంపువారు **"IKYAUPADHYAYA"** పేర ఏ బ్యాంకు నుండి అయినా క్రాసుచేసి పంపవచ్చు.

8. సంఘము సొమ్ము బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పంపువారు **"A. P, United teacher's federation"** పేరిట ఏ బ్యాంకు నుండి అయినా క్రాసుచేసి పంపండి.

9. చెన్నుపాటి భవన నిధికి యం. ఓ. చేయువారు ప్రధాన కార్యదర్శి పేరను, బ్యాంకు డ్రాఫ్టు ద్వారా అయిన **"A. P. U. T. F. CHENNUPATI BULIDING FUND"** అనుపేర ఏ బ్యాంకు నుండి అయినా క్రాసు చేసి పంపించండి.

10. పత్రికకుగాని, సంఘమునకుగాని, భవన నిధికిగాని సొమ్ము పంపువారు ఎట్టి పరిస్థితులలోను వ్యక్తుల పేర పంపరాదు.

11. జీవిత చందాదారులు ఫోటోలు పంపించిన చాలు నెగెటివ్‌లు అక్కరలేదు.

| టీచర్ వయస్సు | ఇచ్చే కమ్యూట్ రేట్లు |
|---|---|
| 71 ,, | 79_20 |
| 72 ,, | 75_60 |
| 73 సం. | 72_12 |
| 74 ,, | 68_64 |
| 75 ,, | 65_28 |
| 76 ,, | 62_04 |
| 77 ,, | 58_80 |
| 78 ,, | 55_80 |
| 79 ,, | 52_80 |
| 80 ,, | 50_04 |
| 81 ,, | 47_28 |
| 82 ,, | 44_64 |
| 83 ,, | 42_24 |
| 84 ,, | 39_84 |

# ప్యాప్టో తరపున పి.ఆర్.సి.కి పేస్కేల్సుపై నివేదిక

యు. టి. యఫ్. తయారుచేసిన నివేదిక తమందరికి లోగడ పంపించుట జరిగింది. తదుపరి హైద్రాబాదులో ప్యాప్టో సమావేశములో తయారుచేసిన పేస్కేల్సు పత్రికలో ప్రకటించబడ్డాయి. అన్ని అభిప్రాయాలు సేకరించినతరువాత యీ క్రింది పేస్కేల్సు పి. ఆర్. సి. కి ఫేప్టో తరపున యివ్వబడ్డాయి.

## వేతన నిర్ణయానికి ప్రాతిపదిక

1. దేశంయొక్క ఆర్థిక సాంఘికలక్ష్యాలు వేతనవ్యవస్థలో ప్రతిబింబించాలి.

2. జీవన వ్యయాన్ని పరిగణనలోకితీసుకోవాలి. విషణత్వం, శిక్షణ బాధ్యతలను బట్టి వేతన నిర్ణయం జరగాలి.

3. అవసర ప్రాతిపదకపై కనీస వేతనం లెక్క గట్టాలి. మూడవ పేకమిటీ లెక్కకట్టిన 314 కు 50 శాతం అనగా 157 కలిపి 471 కనీసవేతనం నిర్ణయించాలి.

4. 33⅓ శాతం సెలక్షన్ గ్రేడుపోస్టులు నిర్ణయించి పైగ్రేడు స్కేలు సెలక్షన్ గ్రేడువారికి యివ్వాలి.

5. పాయింట్-టు-పాయింటు పద్ధతిపై ఫిక్సేషన్ జరపాలి.

6. షరతులు లేకుండా అదనపు క్వాలిఫికేషనుకు అదనపు యింక్రిమెంట్లు యివ్వాలి.

7. అన్ని అలవెన్సులు మూడు రెట్లు పెంచాలి.

8. ఇంటి అద్దె 7½ శాతం నుండి 15 శాతానికి పెంచి, అన్ని ప్రాంతాల వారికి అమలు జరపాలి. లక్షపైబడ్డ జనాభా వున్న ప్రాంతాలలో 25 శాతం యివ్వాలి.

9. ఆరు మాసాల ఏవరేజి పేనుబట్టి పెన్షన్ నిర్ణయించాలి.

10. జీతంలో సగం పెన్షనుగా యివ్వాలి.

11. రిటయిరయిన వారికి కూడా డి.ఎ. పథకం వర్తింప జేయాలి.

12. కుటుంబ పెన్షన్ మొత్తాన్ని పెంచాలి.

13. 5 సం॥లు సర్వీసుగల వారందరికి పెన్షన్ యివ్వాలి.

14. 15 సంవత్సరాల సర్వీసు వున్న వారందరికి స్వఛ్ఛందంగా రిటయిరగుటకు అవకాశం యివ్వాలి.

15. కనీస పెన్షన్ రూ. 120/-గా నిర్ణయించి డి. ఎ. యివ్వాలి,

16. సగం పెన్షన్ కమ్యూట్ చేసుకొనుటకు అవకాశం ఇవ్వాలి. కమ్యూటేషన్ విలువ సూత్రబద్ధంగా పెంచాలి.

17. గ్రాట్యుటీ 20 రెట్లకు పెంచాలి.

18. ఉపాధ్యాయుల పదవీవిరమణ వయసు 60 కి పెంచాలి.

19. హెడ్మాస్టర్ల డ్యూటీ అలవెన్సు యీ క్రింది విధంగా వుండాలి.

| | | |
|---|---|---|
| 400 విద్యార్థుల వరకు హైస్కూలు | రు. | 100-00 |
| 1000 ,, | ,, | 150-00 |
| 1000 కు పైన | ,, | 200-00 |
| 400 విద్యార్థుల వరకు యు. పి. యస్ | | 50-00 |
| 400 ఆపైన | ,, | 60-00 |
| ప్రాథమిక పాఠశాలం | | 25-00 |

I. లోయరు, హయ్యరుగ్రేడు టీచర్లకు ఒకేస్కేలు సూచించబడింది.

II. సెకండరీ గ్రేడ్ మరియు ఆ స్కేలులోని ఇతరులకు గ్రేడు II పండితుల స్కేలు సూచించబడింది.

III. గ్రేడు II పండితులతో సమానంగా వున్న జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లకు బి.ఇ.డి. స్కేలు సూచించబడింది.

IV. సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ విద్యా విస్తరణాధికారులకు హైస్కూలు హెడ్మాష్టరు స్కేలు సూచించబడింది.

## పే స్కేల్సు

I.
1. లోయరుగ్రేడు 175-300
2. హయ్యరుగ్రేడు, మ్యూజిక్ టీచర్, మేస్త్రి, అటెండర్, కూలి 180-350

450-30-800-45-915

II.
3. సెలక్షన్‌గ్రేడు యం. టి. ఐ., మ్యూజిక్ టీచర్స్ గ్రేడు II, స్యూయింగునీడిల్‌వర్కు ఇన్‌స్ట్రక్టర్స్ 240-420
4. గ్రేడు III పండిట్స్ క్రాఫ్టు, ఫీల్డు ఇన్‌స్ట్రక్టర్స్, ఆర్టు, ఫీల్డుమెన్, దానికి సమానమైనవారు 240-420
5. సెకండరీగ్రేడ్ 250-430

7ఎ. గ్రేడు II భాషా పండితులు 290-520

7బి. అన్‌ట్రయిండ్ పండిట్స్ 130-230

8. స్పెషలిస్టు టీచర్స్, యం.టి.ఐ., పి.టి.ఐ, పి. ఐ. ఐ., ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్స్ (టైలరింగ్, వీవింగ్), మ్యూజిక్, డ్రాయింగ్, స్యూయింగ్ 250-430.
9. హార్మోనిస్ట్, తబలిస్ట్, కెమెరా మెన్, ఆర్టిస్ట్ 290-520
11. కమ్మర్షియల్ ఇన్‌స్ట్రక్టర్స్, శాస్త్ర, వేద పండితులు, క్రాఫ్టుఇన్‌స్ట్రక్టర్ సెకండరీ స్కూల్సు యం.టి.ఐ. 290-520
12. నీడిల్‌వర్క్ అసిస్టెంట్స్ 290-520
13. యం. టి. ఐ., పి. టి. ఐ., యోగాసనా ఇన్‌స్ట్రక్టర్స్, ఆర్టు క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్స్, డ్రాయింగ్, స్యూయింగ్‌మాస్టర్స్ 290-520
21. సీనియర్ మెకానిక్ 250-430
22. కమ్మర్షియల్ ఇన్‌స్ట్రక్టర్ 290-520
23. మ్యూజిక్ ఇన్‌స్ట్రక్టర్ 290-520
25. యం.డి.యస్., యస్.యఫ్.సి. నర్సరీ టీచర్స్ 290-520
29. కార్పెంటరీ ఇన్‌స్ట్రక్టర్స్ 250-430
30. నుంచి 34. ఫిట్టర్, టర్నర్, మౌల్డర్, బ్లాక్‌స్మిత్, సీనియర్ మెకానికల్ జూనియర్ మెకానిక్ 250-430
35. ఫీల్డ్‌మెన్, 250-430

650-45-920-65-1310




నెల్లూరు జిల్లా (కోవూరు సమితి) కు : ఎ. కామేశ్వరశర్మ బి.ఎ, బి.ఇడి, హెడ్మాస్టర్, పి. ఎస్. యు. పి. స్కూలు, వంజివాన్ పోస్ట్, వయా కోట నెల్లూరు జిల్లా.

ఇందుకూరు పేట సమితికి : (భార్య భర్తలు) డి. విశ్వనాథరావు, హెచ్.ఎం. ఎం. సరోజినమ్మ. అసిస్టెంట్ పి. ఎస్. ఇ. స్కూలు, వరగలి పోస్ట్, (వయా) చిల్లకూరు, నెల్లూరు జిల్లా.

గుంటూరుజిల్లా (బాపట్ల సమితి) కు: యం. వెంకటేశ్వరరావు, హెచ్.యం, సెకండరీగ్రేడ్, పి.యస్.యు.పి స్కూలు, చిట్టేడు పోస్ట్, (వయా) కడివేడు నెల్లూరుజిల్లా.

జడ్.పి. స్కూళ్ళకు : ఆర్. భానుమతి, గ్రేడ్ II తెలుగు పండిట్, జడ్.పి. హైస్కూలు, గంధవరం పోస్ట్,524317, నెల్లూరుజిల్లా.

---

| | | |
|---|---|---|
| III | సెలక్షన్ గ్రేడు, ప్రయిమరీ స్కూలు హెడ్మాష్టరు జూనియర్ డిప్యూటీ ఇన్ స్పెక్టర్స్ 290_520<br>14. గ్రాడ్యుయేట్స్ గ్రేడు II 320_580<br>15. ఫిజికల్ డైరెక్టర్స్ 320_580<br>24. మ్యూజిక్ ఇన్‌స్ట్రక్టర్స్ 320_580<br>26. సెక్రటేరియట్ అసిస్టెంట్, భాషా పండితులుగ్రేడు I లైబ్రేరియన్స్ 320_580 | 800—60—1160—80—1640 |
| IV | 16. సెలక్షన్ గ్రేడ్ యు.పి.స్కూల్స్ హెడ్మాష్టరు<br>17. పోస్టుగ్రాడ్యుయేట్ 430_800<br>18. బైఫర్‌కేటెడ్ ఇంజనీరింగ్ ఇన్‌స్ట్రక్టర్స్ అగ్రికల్చరల్ ఇన్‌స్ట్రక్టర్స్ 480_900 | 900—80—1380—90—1920 |
| V | హైస్కూలు హెడ్మాష్టర్లు, డిప్యూటీఇన్ స్పెక్టర్స్ ఇ.ఓ(విద్య) జూనియర్ లెక్చరర్స్ 430_800 | 1000—90—1540—110—2200 |
| VI | సెలక్షన్ గ్రేడ్ హెడ్మాష్టర్లు, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్స్, పి ఇ.ఓ; పి ఎ; డి.ఇ.ఓ; డిప్యూటీ విద్యాధికార్లు | 1200_100 1800_130 —2580 |
| VII | డిగ్రీ కాలేజి లెక్చరర్స్ | యు.జి.సి స్కేలు యివ్వాలి |

---

N.B: రెండవ వరుసలోని అరబిక్ అంకెలు 1146 జి.వో. నందలి పేస్కేల్సు వరుస సంఖ్యలు, పోస్టులప్రక్క యివ్వబడినవి. ప్రస్తుతము పొందుచున్న స్కేల్సు, చివరివి ప్రపోజలు స్కేల్సు

కృష్ణాజిల్లా (మైలవరం సమితి) కు : సి హెచ్. నరసింహారావు, యస్.జి.బి.టి, అసిస్టెంట్, యు.పి.యస్, పాపటపల్లి, తిర్మలాయపాలెం సమితి, వయా, గాంధిచౌక్, ఖమ్మం తాలూకా అండ్ జిల్లా.

ప్రకాశంజిల్లా (కొండపి సమితి) కు : టి. సుబ్బారావు, అసిస్టెంట్, పి. యస్. ఎలిమెంటరీ స్కూలు. మామిడిపోస్టు, (వయా) చిల్లకూరు, నెల్లూరుజిల్లా.

ఉలవపాడు సమితికి : పి. వెంకటశేషయ్య, హైయ్యర్‌గ్రేడ్, పి.యస్.యి. స్కూలు, గుమ్మళ్ళదిబ్బ, తమ్మినపట్నంపోస్టు, (వయా) ముత్తుకూరు, గూడూరుసమితి, నెల్లూరుజిల్లా.

వేటపాలెం, పర్చూరు, ఒంగోలు, ఉలవపాడు సమితులకు : ఎ. రంగనాయకమ్మ, సెకండరీ గ్రేడ్, యు. పి. స్కూలు, కాయిపేట, పింజమూరు సమితి, కావలి తాలూకా, నెల్లూరు జిల్లా.

ప. గోదావరి జిల్లా (పెదపాడు సమితి) కు : ఒ. శేషగిరిరావు, సెకండరీగ్రేడ్, పి. యస్. యి. స్కూలు: పోలవరం ఆఫ్ ఏనుగువానిలంక, మొగల్తూరు సమితి, ప.గో. జిల్లా.

జడ్.పి. హైస్కూళ్ళకు : జి. ఆర్. ప్రసాదరావు, సెకండరీగ్రేడు, జడ్. పి. హైస్కూలు: కొల్లేటికోట, వయా పల్లెవాడ, కైకలూరు తాలూకా కృష్ణాజిల్లా.

కడప జిల్లా (రైల్వే కోడూరు సమితి) కు : యం. శ్రీనివాసులు, సెకండరీగ్రేడ్ జడ్. పి. హైస్కూలు, గునుపాడు, నెల్లూరు జిల్లా.

హైదరాబాద్, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలకు : సి. వెంకటేశ్వరావు మేథ్స్‌టీచర్ అసిస్టెంట్, జడ్. పి. యస్. యస్, ముత్యాలం పాడు, (వయా) యెల్లెందు 507 123 ఖమ్మంజిల్లా.

తూ. గో. జిల్లా (అమలాపురం సమితి) కు : ఆర్. శాంతకుమారి, సెకండరీగ్రేడ్, యస్. యు. పి. స్కూలు, చెక్ అలమూరు తాలూకా

కరీంనగర్ జిల్లాపరిషత్ (లేదా వేములవాడ, సిరిసిల్ల సమితులకు) వె. లక్ష్మీనారాయణ, యస్. జి. బి. టి, జడ్. పి. యస్. యస్, బిత్కూర్, నిజామాబాద్‌జిల్లా, 503 321

## అభినందన సభ

శ్రీమతి కె.యం. సుగుణ, బి.ఏ.(ఆనర్స్) బి.టి. తాడికొండ రెసిడెన్షియల్‌స్కూలుకు ప్రిన్సిపాల్ పదవీవిరమణగావించి, సిద్ధార్థ పబ్లిక్‌స్కూల్‌కు ప్రిన్సిపాల్‌గా వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని 20-5-78న గుంటూరు వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో శ్రీ నన్నపనేని వీరయ్యచౌదరి అధ్యక్షతన అభినందనసభ జరిగింది. ఆ సభకు పలుపాఠశాలల నుండి, కళాశాలలనుండి పలువురు అధ్యాపకులు హాజరయ్యారు. విద్యామంత్రి శ్రీ బి. వెంకట్రామిరెడ్డి అభినందన సంచికను ఆవిష్కరించారు. పలువురు పెద్దలు అతిధిని పూల దండలతో సత్కరించారు.



# చెన్నుపాటి భవననిధి

గత నెల 32, 628_25
శ్రీ కె. లింగప్ప, తుమ్మలూరు, హైదరాబాద్ జిల్లా 10_00
కుంచే సత్యనారాయణమూర్తిద్వారా ప. గో. జిల్లా
రేలంగి సెంటర్ విరాళం రు. 84/-
పి. యస్. యి. స్కూలు, కావలిపురం 10_00
,, (అర్) రేలంగి 22_00
,, (స్పెషల్) రేలంగి 8_00
,, ,, అంతన్నగారి పాడు 2_00
,, ,, యం. వి. పేట 6_00
,, ,, గవరపేట 4_00
,, నెం. 2, రేలంగి 4_00
,, స్పెషల్, బొబ్బరాజు పాలెం 4_00
,, ,, యస్. టి. చుక్కావారితోట 2_00
,, ,, ,, గమళ్ళపాడు 2_00
,, ,, ,, కేతావారి పాలెం 2_00
పి. యస్. యు. పి. స్కూలు, యస్. ఇల్లిందలపర్రు 12_00
పి. యస్. యు. పి. స్కూలు, స్పెషల్, ,, 6_00
శ్రీ బి. రోశయ్యద్వారా కొమరబండ, నల్గొండజిల్లా
విరాళం రు. 142/-
శ్రీ రామిశెట్టి లక్ష్మినారాయణ, టీచర్. హుజూర్‌నగర్ 116_00
శ్రీ యం. సైదయ్య, టీచర్, అకుపాముల 11_00
శ్రీ పి. నాగేశ్వరరావు, టీచర్, కొమరబండ 11_00
శ్రీ బోళ్ళ మట్టారెడ్డి, ముకుందాపురం 5_00
శ్రీ యం. నాగభూషణంగారిద్వారా, అమలాపురంసమితి
తూ.గో.జిల్లా విరాళం రు. 20/-
పి. యస్. యి. స్కూలు, గొల్లవిల్లి 5_00
,, పెదగొడవిల్లి 5_00
,, రంగాపురం 5_00
శ్రీ పి. వీరేశ్వరశాస్త్రి, చింతలపూడి 5_00

శ్రీ యస్. విజయకుమార్‌ద్వారా, మ. నగర్‌జిల్లా
విరాళం రు, 50/-
శ్రీ అలీ అహమ్మద్, పి. యస్. కల్వకుర్తి 10_00
శ్రీ రామస్వామి 5_00
శ్రీ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్, జూనియర్‌కళాశాల, కల్వకుర్తి 5_00
శ్రీ చిత్తనూరు బాలకిష్టయ్య, క్లాత్ మర్చెంట్, కల్వకుర్తి 5_00
శ్రీ మోహనరావు, యల్.ఐ.సి. ఫీల్డ్ అఫిసర్ 5_00
శ్రీ క్రిష్ణయ్య, తాంత్ర 5_00
శ్రీ టి. జంగారెడ్డి, యు. పి యస్. కల్వకుర్తి 5_00
శ్రీ బాల్ నారాయణ, యు.పి.యస్, కల్వకుర్తి 5_00
శ్రీ భీమేశ్వరరావు ,, ,, 5_00

మైనేని శివరామకృష్ణ, ఇందిరాదేవిగార్ల వివాహ
సందర్భాన వరుని తండ్రి శ్రీ వీరరాఘవయ్య,
ఇంటూరు, గుంటూరుజిల్లా విరాళం 116_00
శ్రీ పిన్నమనేని గాంధి, పొన్నూరుసమితి, గుంటూరుజిల్లా 10_00
శ్రీ జి. చిట్టిబాబు ద్వారా రాయవరం సమితి,
తూ.గో. జిల్లా విరాళం రు. 178/-
శ్రీ బళ్ళ సీతారామరాజు, పి.యస్.యి. స్కూలు, ఇప్పనపాడు 5_00
శ్రీ యం. సత్యనారాయణ ,, ,, 5_00
శ్రీ బి. గంగరాజు స్పెషల్ ,, ,, 5_00
శ్రీ అర్.వి. సత్యనారాయణ ,, ,, తాపేశ్వరం 5_00
శ్రీ ఐ.వి.వి. సత్యనారాయణమూర్తి ,, ,, 5_00
శ్రీమతి కె. సర్వలక్ష్మి ,, ,, 5_00
,, వై. దేవకరుణమ్మ ,, ,, 5_00
శ్రీ సి.హెచ్.జె. సదానందరావు ,, అర్తమూరు 5_00
శ్రీ పి. నరసింహారావు ,, ,, 5_00
శ్రీ సి.హెచ్. సత్తిరాజు, యం.వీర్రాజు ,, ,, 5_00
శ్రీ జె. దేవానందం ,, ,, 5_00
శ్రీ జి. బాబ్జి ,, లొల్ల 5_00
శ్రీ వై. రామారావు ,, ,, 5_00
శ్రీ యం. సత్యనారాయణ ,, ,, 5_00
శ్రీ యస్. సత్యానందం ,, ,, 5_00
శ్రీమతి షేక్ అమీనాబీ(కండెక్ట్రస్) ,, ,, 5_00
శ్రీ డి సుబ్బారావు ,, లక్ష్మినరసాపురం 5_00
శ్రీ జి. భూలోకం ,, రాయవరం 5_00
శ్రీ వై.బి.వి. ప్రసాదరావు ,, ,, 5_00
శ్రీ జి. స్వామి, మహేంద్రవాడ 5_00
శ్రీ యస్. బసివిరెడ్డి ,, 5_00
శ్రీ యం. నారాయణమూర్తి ,, 5_00
శ్రీ కె. సూర్యనారాయణ, కొప్పవరం 5_00
శ్రీమతి బి. సత్యవతి ,, 5_00
శ్రీ కె. సత్యనారాయణరెడ్డి ,, 5_00
శ్రీ వి. రామదాసు ,, 5_00
శ్రీ యి. శామ్యూల్ బిక్కవోలు 5_00
శ్రీ కె. యస్. సోమయాజులు ,, 5_00
శ్రీ ఎం. సూర్యారావు, ఎ. తాతారావు ,, 5_00
శ్రీమతి పి. దీనమ్మ ,, 5_00
శ్రీ వి. పరశురామ చౌదరి, ఊలపల్లి 5_00
శ్రీ బి. హెచ్. యస్. ప్రసాదరావు ,, 5_00
శ్రీమతి డి. హేమలత ,, 5_00
శ్రీమతి యస్. సరోజిని ,, 5_00
శ్రీమతి అర్. కృప ,, 5_00
శ్రీమతి యల్. రత్తమ్మ ,, 5_00

శ్రీ కె. ఆదిశేషారెడ్డి ద్వారా, కోటసమితి.
నెల్లూరు జిల్లా విరాళాలు రు. 60/-
శ్రీ ఒ. అర్. జీవరత్నం, కోట 5_00
శ్రీ కె. ఆదిశేషారెడ్డి, అధ్యక్షులు, సమితిశాఖ, కోట 10_00

| | | |
|---|---|---|
| శ్రీ .పి ప్రభుదాస్ | కోట | 5_00 |
| శ్రీ బి. యస్. గుప్త | ,, | 10_00 |
| శ్రీ కె. శేషారావు | ,, | 5_00 |
| శ్రీ ఎ. నరసింహం | ,, | 5_00 |
| శ్రీమతి ఎ. సులోచనమ్మ | ,, | 5_00 |
| శ్రీమతి పి. కళ్యాణీదేవి | ,, | 5_00 |
| శ్రీ జి. సత్యనారాయణ | ,, | 5_00 |
| శ్రీ టి. వి సుబ్బారెడ్డి | ,, | 5_00 |
| బ్యాంకు వడ్డీ | | 346_35 |

### అనకాపల్లి పట్టణశాఖ

### అనకాపల్లి మున్సిపల్ గవరపాలెం హైస్కూలు

శ్రీ ఎ. బాబూరావు విశాఖ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి ద్వారా విరాళం రు. 385/-

| | | |
|---|---|---|
| సర్వశ్రీ భమిడిపాటి వెంకటప్పలనరసింహం | హెడ్మాష్టరు | 10_00 |
| బసవర్సు విశ్వేశ్వరరావు | టీచర్ | 10_00 |
| గరిమెళ్ల నాగభూషణరావు | ,, | 10_00 |
| ఆళ్ళ సుబ్బారావు | ,, | 10_00 |
| కర్రి అచ్యుతరామారావు | ,, | 10_00 |
| మొతిక సాంబశివరావు | ,, | 10_00 |
| కాండ్రేల అప్పారావు | ,, | 10_00 |
| అలంక బాబూరావు | ,, | 10_00 |
| కోలాటి దేముళ్ళు | ,, | 10_00 |
| ద్విభాష్యం వెంకటేశ్వరరావు | ,, | 10_00 |
| బొల్లాప్రగడ సుబ్బారావు | ,, | 10_00 |
| కొడుకుల విశ్వేశ్వరరావు | ,, | 10_00 |
| శ్రీమతి బి. హెచ్. వరహాలమ్మ | ,, | 10_00 |
| సత్యాల నాగభూషణరావు | ,, | 10_00 |
| కోట సూర్యనారాయణశాస్త్రి | ,, | 10_00 |
| భీమరశెట్టి రామప్రసాదరావు | ,, | 10_00 |
| దొడ్డి పోతయ్య | ,, | 10_00 |
| కూచి సూర్యప్రకాశశర్మ | ,, | 9_00 |

### అనకాపల్లి మున్సిపల్ హైస్కూలు

| | | |
|---|---|---|
| సర్వశ్రీ ఆంధ్ర సత్యనారాయణ, | హెడ్మాష్టరు | 10_00 |
| యం. వి. నరసింగరావు, | టీచర్ | 10_00 |
| మాదేటి సాంబమూర్తి | ,, | 10_00 |
| గ్రంధి నూకయ్యశెట్టి | ,, | 10_00 |
| కర్రి బెనర్జీరావు | ,, | 10_00 |
| ఆళ్ళ నూక అప్పారావు | ,, | 10_00 |
| యం. ఆర్. సి. రెడ్డి | ,, | 10_00 |
| యస్. వి. శామ్యూల్ చంద్రన్ | ,, | 10_00 |
| ఆర్. వి. ఒడయార్ | ,, | 10_00 |
| ధవళ మోహనరావు | ,, | 5_00 |
| మైలపల్లి ఆనందరావు | ,, | 5_00 |
| యెన్నింటి అప్పారావు | ,, | 5_00 |
| ఐ. వి. యస్. రామకృష్ణారావు | ,, | 5_00 |
| మంత్రి నరసింగరావు | ,, | 5_00 |
| బొత్సా ఆదినారాయణ | ,, | 5_00 |
| పారుపూడి జోగారావు | ,, | 5_00 |
| పి. యస్. యన్. మూర్తి | ,, | 5_00 |
| శ్రీమతి పి. సావిత్రీదేవి | ,, | 5_00 |
| సర్వశ్రీ కొణతాల సత్యనారాయణ | ,, | 5_00 |
| కొణతాల రామునాయుడు | ,, | 5_00 |
| పొలిమేర సూరి జగ్గారావు | ,, | 5_00 |
| నేమాని శ్రీరామశర్మ | ,, | 5_00 |
| కోరిబిల్లి సూర్యనారాయణ | ,, | 5_00 |
| కె. ఎ. సూర్యనారాయణ | ,, | 5_00 |
| శ్రీమతి ఎ. ఆర్. విజయరత్నం | ,, | 5_00 |
| శ్రీమతి జంపా సావిత్రమ్మ | ,, | 5_00 |
| శ్రీమతి పొన్నాడ జయభారతి | ,, | 5_00 |
| శ్రీమతి పొన్నాడ వీరలక్ష్మి | ,, | 5_00 |
| సర్వశ్రీ ఓ. వెంకటరామిరెడ్డి | ,, | 5_00 |
| బొందిలి సత్యనారాయణసింగ్ | ,, | 5_00 |
| పూడి వీర్రాజు | ,, | 5_00 |
| కట్టా బుల్లిరాజు | ,, | 5_00 |
| ధవళేశ్వరపు బాబూరావు | ,, | 5_00 |
| | | 34,029_60 |



శ్రీ ఆర్. లక్ష్మీనారాయణ, టీచర్
హుజూర్‌నగర్,
నల్గొండ జిల్లా
విరాళం రు. 116/-



తుఫాను బీభత్సానికి నేలమట్టమై సమస్తం ధ్వంసమయిన విజయవాడ పడమట అమరవాణి నికేతన్ పాఠశాల దృశ్యం.

# విద్యా సంస్కరణలు

**శ్రీ కామరేష్ చక్రవర్తి**

భయానకమైన అత్యవసరపరిస్థితి అనుభవంతర్వాత దేశంలో రాజకీయ వాతావరణం అనేకమందిని తీవ్రమైన పునరాలోచనలో పెట్టింది. మనరాజకీయ, ఆర్థికరంగాలలో, అసలు మొత్తంగా వ్యవస్థలోనే ఏ తప్పువున్నదోనని వారు సమీక్షించడం మొదలుపెట్టారు విద్యారంగం విషయంలో కూడా యిదే విధమైన కొత్త ఆలోచనలు మొదలయ్యాయి. విద్యా విధాన ప్రాధాన్యతను గురించి కొత్తగా వెలకట్టడం, కొందరు విద్యావేత్తలు ఈ విషయమై లోతుగాఆలోచించడం ఆరంభించారు. "విద్యకోసం ప్రజాప్రణాళిక" పేరుగల ఒక పత్రం పంపకం చేయబడింది. దాన్ని గురించి చర్చలు జరుగుతున్నాయి. దీనికి శ్రీ జయప్రకాష్‌నారాయణ ఆశీర్వచనం కూడా లభించింది.

## అద్భుతాలు ఏమీ సాధించలేదు

మన విద్యారంగంలో సాధించిన అభివృద్ధిని గురించిన అంకెలను గమనిస్తే మొదట్లో అవి చాల పెద్దగానే కనిపించవచ్చు. దేశంలో ఏడు లక్షల విద్యాసంస్థలున్నాయని, వీటిలో పది కోట్లమంది ఎన్‌రోల్‌మెంటు ఉన్నదనీ వీటిమీద ఖర్చు చేస్తున్నది రు. 2500 కోట్లు అనీ ఈ సంఖ్యలన్నీ ఒక్కసారిగా చూస్తే మన సమాజం ఏదో అద్భుతాలు సాధించిందని భ్రమపడే అవకాశంవుంది.

అయితే ప్రాథమిక విద్యాదశలోని పేర్ల జాబితాలో (ఎన్‌రోల్‌మెంట్) వున్న కల్పితమైన పెరుగుదల; నిరక్షరాస్యతలో పెంపుదల; అత్యధికమవుతున్న విద్యాధికుల నిరుద్యోగం; ఇవన్నీ కాకఅద్భుతం అనుకుంటున్న ఈ విజయం కేవలం మన జనాభాలో 20శాతం మందిని మాత్రమే విద్యావిధానం పరిధిలోకి తేగలిగిందంటే కనీసం ప్రజలకు ప్రాథమిక విద్యా హక్కునైనా కల్పించడంలో ప్రభుత్వం ఎంత ఘోరంగా విఫలమైందో అర్థమవుతుంది. ఈ 20 శాతంలోకూడా దాదాపు సగంమంది చదువులు హాజరుపట్టీలలో పేర్ల వరకే పరిమితమయ్యాయి తప్ప నికరంగాకాదు.

ఇంకా ఖచ్చితంగా చెప్పాలంటే పాఠశాలలోకి ప్రవేశించిన బాలబాలికలలో సగంమంది 4వ తరగతితో చదువు ఆపేస్తున్నారు. నాలుగింట మూడువంతుల మంది 8వ తరగతితో ఆపేస్తున్నారు. సుమారు 15 మంది మాత్రమే 12వ తరగతి చేరుకొంటున్నారు. ఇక డిగ్రీ సంపాదించుకోగలిగిన వారు ఒక్కరి కంటే తక్కువగా వుంటారు.

అంతేకాదు. యిటీవల సంవత్సరాలలో జనాభా పెదుగుతూనే వున్నపటికీ కాలేజీలు, యూనివర్సిటీలలో చేరేవారిసంఖ్య క్రమంగా తగ్గిపోతున్నది. అనేక ఆర్థిక యిబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ గతంలో తమ పిల్లలను కాలేజీలకు పంపి, చదివించుకుంటున్న తలితండ్రులుకూడా యిప్పుడు విద్యకోసం ఖర్చుపెట్టడం మానుకుంటున్నారని గత కొద్ది సంవత్సరాలలో స్పష్టంగా అర్థమైంది. దీనికి కారణం సులభంగానే తెలుస్తోంది. పెద్దపెద్ద చదువులు చదువుకుంటే మంచి వుద్యోగాలు దొరుకుతాయన్న ఆశ, నమ్మకం శీఘ్రగతిని అదృశ్యమవుతోంది.



# విద్యావిధానం తీరుతెన్నులు



## విద్య-సమాజం

పైన పేర్కొన్న పత్రం కొన్ని వాస్తవాలను తెలుపుతుంది. ఆ మేరకు అసలు సమస్యను సరైన దృక్పథంలోనే వుంచుతుంది. విద్యా సంస్కరణలను గురించిన ఆలోచనలన్నీ ఎందుకు ఓటమి పాలవుతున్నాయని ప్రశ్న లేవనెత్తి, ఆ డాక్యుమెంటు యిలా చెబుతుంది; "మన సమాజం వంటిదానిలో ప్రభుత్వం పేదలపక్షాన కృషికి పూనుకోవాలి. వారి ప్రాథమిక అవరోధం అయిన దరిద్రాన్ని అధిగమించగలిగేందుకు అవసరమయిన రక్షణనూ, ఆసరాను కల్పించాలి" ఈపని ప్రభుత్వం చేయడంలేదు.

అందుకుమారుగా ప్రభుత్వం ధనికులనే రక్షించి, ప్రస్తుతం పేదా, ధనికుల మధ్యవున్న వ్యత్యాసాలను యథాతథంగా కాపాడే లక్ష్యంతో రూపొందించబడిన విద్యావిధానాన్ని చేపట్టింది. ఆర్థిక పరిస్థితులకు, విద్యాసంస్కరణల అమలుకు మధ్యనగల సన్నిహిత సంబంధాన్ని విస్మరించిన కారణంగానే పేదలకు చదువుచెప్పించే పేరుతో వేసినపథకాలన్నీ విఫలమయ్యాయి.

## కొత్త వైఖరి

దీనినుండి బయటపడడం ఎలా? మన ప్రజలకు కనీసం ప్రాథమిక విద్యాహక్కుకైనా హామీ యివ్వడం ఎలా? ఆ డాక్యుమెంటు విద్యామార్పుల కొరకు ఒక విధానాన్ని రూపొందించింది, అందులో ప్రధాన అంశాలు: సార్వజనీన ప్రాథమికవిద్యకు అత్యధిక ప్రాధాన్యత; పాఠశాలల్లో చేరే యువకులకోసం వయోజన విద్య, నాన్‌ఫార్మల్ విద్య; వెనుకబడిన తరగతులకు మరిన్ని మాధ్యమిక, వున్నత విద్యావకాశాలు; సంస్కరణ కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనేందుకు వీలుగా విద్యాయంత్రాంగం వికేంద్రీకరణ; ప్రస్తుతం ధనిక, మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడుతున్న మాధ్యమిక, ఉన్నతవిద్యా సబ్సిడీ మొత్తాలను తగ్గించడం; అణచివేయబడిన వర్గాలనుండి వచ్చిన విద్యార్థులలో అర్హులకు ఆర్థికసహాయం పెంపుదల.

అయితే సంస్కరణకోసం చేసే ఏ ప్రయత్నమైనా అదే కాలంలో సమాజంలో "కనీస మూల మార్పు" కు పనికివచ్చే ప్రయత్నంతోకలిసివుండాలి. ఈ మార్పు "అన్నివిధాలైన ప్రత్యక్ష, పరోక్ష దోపిడీలకు స్వస్తిచెప్పాలనీ, ప్రస్తుత వేతన విధానాన్ని మార్చాలని, ధనికుల వినిమయంపైన ఆంక్షలుంచాలని: సగటు మనిషి అవసరాలకు వుపయోగపడే సరుకుల, వస్తువుల వుత్పత్తికి ప్రాధాన్యత నివ్వాలని: శరీరదార్ఢ్యంకలిగిన వ్యక్తులందరికీ సమంజసమైన వేతనంతో ఉద్యోగాలు గ్యారంటీ చేయాలని: ఆహారపదార్థాల, అవసర వస్తువులకోసం దేశవ్యాపితంగా పబ్లిక్‌పంపిణీ యంత్రాంగాన్ని నిర్మించాలని ఆ డాక్యుమెంటు కోరుతోంది.

అన్నిరకాల దోపిడీలకు స్వస్తిచెప్పడంలోనే యితరవిధాలైన సామాజిక లక్ష్యాలను గురించిన అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి.

అయితే దాన్నలావుంచి, విద్యా సంస్కరణలకు, సామాజిక మార్పులతో ముడిపెట్టవలసిన అవసరాన్ని నొక్కి చెప్పడమనేది యింత కాలంనుండీ మార్క్సిస్టులు మాత్రమే చెబుతున్న అంశం.

ఈ డాక్యుమెంటు మరొక విషయాన్ని కూడా గుర్తిస్తోంది. పైన చెప్పిన లక్ష్యాలలో దేన్ని సాధించాలన్నా తమ హక్కులను నిలబెట్టుకోవలసిన అవసరాన్ని గురించిన చైతన్యాన్ని ప్రజలలో పెంపొందించడం జరగాలని అది చెప్తున్నది.

## వయోజన విద్య

వయోజన విద్య - వృత్తి నైపుణ్య అభివృద్ధి, సాధారణ విజ్ఞానం, అవసరమైన రాజకీయ విజ్ఞానం: దేశం, ప్రజల అభివృద్ధికి సంబంధించిన సమస్యలు వాటిలో ప్రజల పాత్ర వీటన్నిటితో కూడి వుండాలని సూచిస్తోంది.

సార్వజనీన ఎలిమెంటరీ విద్యకు సంబంధించి అది వివిధ సూచనల్తోపాటు, ప్రతి పిల్లవాని ఇంటి నుండి నడవగలిగినంత దూరంలో ఒక ప్రాథమిక, మాధ్యమిక పాఠశాల వుండాలని కూడా సూచించింది. ఈ పదేళ్ళలో అదనంగా 5 కోట్ల 20 లక్షల మందిని చేర్పించాలని కూడా అది సూచించింది. అయితే యిక్కడే సమస్య చాలా క్లిష్టంగా వుంది. చదువుకొనే రేటు పెరగడానికి దారితీస్తున్న పరిస్థితుల కారణంగానే ఈ క్లిష్టత ఏర్పడుతోంది.

ఈ చదువులు మానుకొనేవారి సంఖ్యను తగ్గించేందుకు ఒక మార్గం ప్రజల జీవనస్థాయిని పెంచడం. అయితే ప్రస్తుత సాంఘిక వ్యవస్థలో దీన్ని సాధించడం కూడా చాలా కష్టతరం. అందువల్లనే ఆ డాక్యుమెంటు ఒక కొత్త విధానాన్ని సూచిస్తోంది. బహుళ విధాలైన ప్రవేశాలకవకాశం కల్పించడం, ఉదారమైన ప్రమోషన్ విధానాన్ని పాటించడం ఆకొత్తవిధానం. అందువల్ల ఎక్కువవయస్సు గలిగిన విద్యార్థులనుకూడా బోధనక్రిందకు తీసుకురావచ్చు. అదేవిధంగా మొత్తం సమయమంతటా పాఠశాలకు హాజరుకాలేని వారికి కొద్ది కాలం(పార్ట్‌టైం)మాత్రమే వుండే విద్యాసౌకర్యంకూడా కల్పించాలి.

ప్రాథమిక విద్య పొందడం ప్రజల ప్రాథమిక హక్కు అనీ ఈ హక్కును ఆచరణలో యథార్థం చేయాలని ఆ డాక్యుమెంటు గుర్తిస్తోంది. అయితే అందులో పేర్కొన్న విధంగా బాల బాలికలందరినీ ప్రాథమిక విద్యలో చేర్చాలంటే వచ్చే 10 సంవత్సరాల్లో అదనంగా సంవత్సరానికి 2 లక్షల మందిని చేర్చుకోవలసి వుంటుందని ఆ డాక్యుమెంటు మరచిపోతున్నది. గత 30 సంవత్సరాలలోనూ ఈ అదనపు ఎనరోల్‌మెంటు సంవత్సరానికి సగటున 24 లక్షలు మాత్రమే. ఈ 30 సంవత్సరాలలో ఎన్‌రోల్‌మెంటులో అత్యధిక పెంపుదల నాల్గవ పంచవర్ష ప్రణాళికకు ముందే జరిగింది. కారణమేమిటంటే నాలుగవ ప్రణాళిక కంటే అంతకుముందు మూడుప్రణాళికలో విద్యారంగం కోసం కేటాయించిన మొత్తం ఎక్కువ కనుక పైనచెప్పిన విధంగా ఎన్‌రోల్‌మెంట్ పెరగాలంటే ప్రాథమిక విద్యపై యిప్పటికేటాయింపును రెట్టింపుచేయాలి.

## కేటాయింపు విధానం

ఇది జరగాలంటే ప్రభుత్వం నిధుల కేటాయింపు విధానంల్లో మార్పురావాలి. దేశరక్షణకు ఏవిధమైన ప్రమాదమూ లేనప్పుడు, భవిష్యత్తులో కూడా సంభవించే అవకాశం లేనప్పుడు రక్షణవ్యయానికి అత్యధిక ప్రాధాన్యంయిచ్చే ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవాలి. అయితే విద్యావేత్తలు మాత్రం ప్రభుత్వం యొక్క ఈ కేటాయింపు విధానంపై దాడి చేయడంలేదు. పైగా ఈవిధానం ప్రస్తుత సాంఘికవ్యవస్థను యథా విధిగా కాపాడాలన్న ప్రభుత్వ విధానంలో భాగమేనని గుర్తించడంలేదు. అందుకు మారుగా వారు విద్యారంగం ఖర్చు గురించిన చర్చకు అనవసరమైన ప్రాధాన్యత నిచ్చి, ఏవైనా స్వచ్ఛందసంస్థలు పూనుకొంటే తప్ప ఈ ఖర్చును తగ్గించలేమని చెప్తారు. ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా ప్రజలనూ, వారి సంఘాలను సమీకరించడం అవసరమన్నది విస్సందేహం. అయితే దాని అర్థం ప్రభుత్వం పాత్రను కనీసస్థాయికి తగ్గించవచ్చునని కాదు. ప్రభుత్వ విధానం ఒక బృహత్ ప్రశ్న.

ఉన్నత విద్యకు యిచ్చే సబ్సిడీలను తగ్గించాలన్న సలహా కూడా ఈ అవగాహన నుండే వస్తున్నది. తమ పిల్లల చదువుకోసం అవసరమయ్యే ఖర్చు ధనవంతులు తామే భరించేలా ఒత్తిడి చెయ్యవచ్చుననేది ఈ సలహాయొక్క ఒక అభిప్రాయం అయితే చాలా కష్టాలమధ్య కూడా తమ పిల్లలకు సెకండరీవిద్య నేర్పిస్తున్న వర్గాలకు పెట్టే ఖర్చు కూడా తగ్గించాలనేది మరొక అభిప్రాయం. నిజానికి హైస్కూలు, లేదా కాలేజీ చదువుల ఖర్చులను ఆ కుటుంబాలే భరించాలనేపక్షంలో అది నెలకు రు. 150 దాకా అవుతుంది. అంటే అర్థం ఈరోజున కాలేజీలలో చదువుకుంటున్న విద్యార్థులలో అత్యధికులకు చదువు మానివేయడంతప్ప మరో మార్గం వుండదు. ధనికులు మాత్రమే చదువుకోగలుగుతారు. కనుక కొత్తవైఖరిని రూపొందిస్తున్నవారి ఈ ప్రతిపాదన స్వయంఓటమికే దారితీస్తుంది.

విద్యారంగంలోని పాలనా యంత్రాంగం ప్రశ్నకూడా చాలా ముఖ్యమయింది ప్రస్తుతపరిస్థితుల్లో విద్యాసంస్థలు తెరిచేందుకు నిర్వహించేందుకు ప్రయివేటు రంగానికి అనుమతి ఇవ్వడమంటే బాగా ఉద్యోగావకాశాలున్న చదువులను తమపిల్లలకు చెప్పించేందుకు ధనికులకున్న అవకాశాలను ఎక్కువచేయడం, తద్వారా వారు ఇప్పుడు అనుభవిస్తున్న సౌకర్యాలను ఎక్కువచేయడమే కాగలదు. అంటే ఏ సౌకర్యాలనైతే వారికిలేకుండా చేయాలని ప్రణాళికా రచయితలు కోరుతున్నారో అవి తిరిగి కల్పించడమవుతుంది. ఈ కారణంగానే వారు విద్యాసంస్థల జాతీయకరణ, ప్రజాతంత్రపద్ధతిలో విద్యాలయాల నిర్వహణ మున్నగు అంశాలపై మౌనం వహిస్తున్నారు.

అయితే ఈ సమస్య మొత్తంపైన ఒక జాతీయచర్చ జరపాల్సిన అవసరాన్ని డాక్యుమెంటు సరిగ్గానే నొక్కి చెప్పింది. అది యింకా దరిద్రం దోపిడీలను సృష్టించిన ఈ వ్యవస్థ వుందనీ, వ్యక్తి గౌరవాన్ని కనీస జీవన ప్రమాణాల్ని గ్యారంటీచేసే సామాజిక మార్పులవసరమనికూడా ఆ డాక్యుమెంటు గుర్తిస్తోంది. నిర్ణయాలు చేయడంలో, వాటిని అమలు జరపడంలో ప్రజలకు పూర్తి పాత్ర గలిగించే అవకాశాలు కల్పించబడనిదే ఏ పరిష్కారము సాధించ లేమనికూడా అది సూచిస్తోంది.

ఎన్ని పరిమితులున్నప్పటికీ ఈ ప్రజా ప్రణాళిక "అసలు విషయం ప్రజాతంత్రయుతమైనది. ఈ సమస్యపైన ఒక దేశవ్యాపిత చర్చకు అది యిస్తున్న ప్రాధాన్యత సాధారణ ప్రజాతంత్ర పోరాటంలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణకోసం ఆహ్వానించదగిన పరిణామమే.

ఇక ఈ చర్చను ముందుకు తీసుకుపోవలసింది ప్రజాతంత్ర ప్రజాసంఘాలే. ప్రత్యేకించి ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలపై యిది మరింతగావుంది.

# కావలి, తంబళ్ళగుంట ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి

## యు.టి.యఫ్. రాష్ట్ర శాఖ డిమాండ్

నెల్లూరు జిల్లా కావలికి చెందిన తంబళ్ళగుంట ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూలు మేనేజిమెంటు నిరంకుశ చర్యలు పరాకాష్ఠ చెంది 12 మంది ఉపాధ్యాయులను 22-6-78 తేదీ నుండి వీధి పాలు చేశారు. వారిలో ఆర్గురు ఉపాధ్యాయులు కృత్రిమంగా రిట్రెంచ్ చేయబడ్డారు. 6, 7 తరగతులు తీసివేయబడినవి. కుట్రతో పాఠశాల పాకలు తగలపెట్టబడ్డాయి. ఉపాధ్యాయుల నుండి మినహాయింపబడిన సి.డి, ఆర్.డి, బ్యాంకు బాకీలు వగైరా అనేక అక్రమ వసూళ్ళు స్వాహాచేయబడ్డాయి. 22-6-78 నుండి పాఠశాల మూసివేయబడి అందులో చదువుకొను బాల బాలికలు చదువులేకుండా చేయబడింది. ఇన్ని దుర్మార్గాలు జరుగుతున్నా ప్రభుత్వం కల్పించుకోకపోవడం దారుణం.

పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని పట్టణ యు.టి.యఫ్. శాఖ జిల్లాశాఖలు గత ఆరుమాసాలుగా ఆందోళన జరుపుతున్నాయి. మేనేజిమెంటు అవినీతిచర్యలు పరాకాష్ఠ చెందిన తర్వాత పట్టణానికి చెందిన సోదర ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగసంఘాలు, ట్రేడ్‌యూనియన్లు, వివిధ రాజకీయ పక్షాలు, మొత్తం 20 సంఘాలు, 6 రాజకీయ పార్టీలు సభ్యులుగా శ్రీ శ్రీనివాసుల నాయుడు కన్వీనర్‌గా ఐక్యకార్యాచరణ సమితి ఏర్పడి ఉపాధ్యాయుల వృత్తి భద్రతకు, సంక్షేమానికి, బాలబాలికల చదువు సాగటానికి సంయుక్తాందోళనకు పూనుకొన్నది.

ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యాన 21-6-78 న స్థానిక శాసనమండలి సభ్యులు శ్రీ యం. మాధవరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిపారు. దానిలో పురప్రముఖులంతా మేనేజిమెంటు దుశ్చర్యలను ఖండించి పీడితోపాధ్యాయులపట్ల తమ మద్దతు ప్రకటించారు. సదరు పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయబడింది.

22-6-78 నుండి సదరు సమస్య సాధనకై ఆ పాఠశాలకు చెందిన 12 మంది ఉపాధ్యాయులు సమ్మె సాగిస్తున్నారు. పట్టణ ఉపాధ్యాయులు, విద్యార్థి నాయకులు, ఉద్యోగులు వారికి మద్దతుగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. పికెటింగ్ చేస్తున్నారు. ఫలితంగా పాఠశాల 22-6-78 నుండి మూతబడింది. పట్టణంలో తీవ్రాందోళన పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వం వెంటనే జోక్యం కలుగజేసుకోవాలని 26 పట్టణ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు విడివిడిగా విద్యామంత్రికి, ముఖ్యమంత్రికి, ప్రతిపక్ష నాయకులకు, ఉపాధ్యాయ యం.యల్.సి.లకు టెలిగ్రాంల వర్షం కురిపించటం జరిగింది. విద్యార్థుల తలిదండ్రులు ప్రభుత్వజోక్యాన్ని కోరుతూ 600 కార్డుల్ని పోస్ట్ చేశారు. 28-6-78 న ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యాన గొప్ప ఊరేగింపు జరిపి ఆందోళనను తీవ్రతరం చేశారు. ఆ సందర్భాన కావలి కాలేజీ లెక్చరర్ శ్రీ వి. రామకృష్ణగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభ మేనేజిమెంటు దుశ్చర్యల్ని ఖండిస్తూ ప్రభుత్వం



వెంటనే జోక్యంచేసుకొని సదరు పాఠశాలను స్వాధీనం చేసుకొని ప్రశాంత పరిస్థితి కల్పించవలసిందిగా తీర్మానించింది.

ఆ ఆందోళనకు తోడుగా శాసనమండలిలో 30-6-78న కాల్ అటెన్షన్ నోటీసుద్వారా శ్రీ యం.జె. మాణిక్యరావు, శ్రీ యం. మాధవరావు, శ్రీ యం. బాలకృష్ణమ్మగార్లు కూలంకషచర్చ రేకెత్తించి ప్రస్తుత తీవ్రపరిస్థితిని ప్రభుత్వదృష్టికి తెచ్చారు. 5-7-78న పట్టణంలోని విద్యాసంస్థలు; విద్యార్థులు ఐక్య కార్యాచరణ సమితి విజ్ఞప్తి పురస్కరించుకొని సమ్మెచేసి తమమద్దతు ప్రకటించారు. ఊరేగింపుగా వెళ్ళి కావలి ఆర్.డి.ఒ, డిప్యూటీ యి.ఓ.గార్లకు ప్రభుత్వం జోక్యం చేసుకోనందున తమ నిరసన తెల్పుతూ 11-7-78 లోగా పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొననిచో పోరాటం మరింత ఉధృతం కాగలదని, దానికి ప్రభుత్వమే బాధ్యతవహించవలసి వస్తుందని తెలియజేయటం జరిగింది.

ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టులేదు. ఇప్పటికైనా ఆందోళన శృతిమించకముందే ప్రభుత్వం వెంటనే జోక్యం గలుగచేసుకొని పాఠశాలను స్వాధీనంచేసుకోవాలని, ఉపాధ్యాయుల వృత్తి భద్రతను, సంక్షేమానికి రక్షణ కల్పించాలని, బాలబాలికల చదువు నిర్విఘ్నంగా సాగటానికి తోడ్పడాలని రాష్ట్ర యు. టి. యఫ్. పక్షాన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఉణుదుర్రులో ఉపాధ్యాయునిపై దౌర్జన్యం

ప. గో. జిల్లా, ఆకివీడు సమితి, ఉణుదుర్రు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న శ్రీ ఉప్పలపాటి ధర్మరాజుగారిని 24-6-78 రాత్రి శ్రీ దాట్ల శ్రీరామమూర్తిరాజు, శ్రీ దండు గోపాలరాజుగార్లు తమ యింటికి పిలిపించి దుర్భాషలాడుతూ తీవ్రంగా కొట్టడం జరిగింది. ఆ క్రిందటి రోజు తాను బోధిస్తున్న రెండవ తరగతియందలి ఇద్దరు విద్యార్థుల్ని సరిగా చదవని కారణంగా మందలిస్తే ఎదురైన దుష్ఫలితమిది.

ఆ విధంగా దౌర్జన్యంజరిపి తమపిల్లల్ని కొట్టినట్లుగా బలవంతంగా సంజాయిషీ పత్రం వ్రాయించుకొనటం కూడా జరిగింది. శ్రీ ధర్మరాజుగారు తనకు జరిగిన అన్యాయాన్ని తెల్పుతూ, రక్షణ కల్పించవలసిందిగా 27-6-78 బి. డి. ఓ గార్కి విజ్ఞప్తి పంపుకొన్నారు.దురహంకారంతో జరిగే ఇటువంటి దౌర్జన్యాలు ఒక ధర్మరాజుగారి సమస్యేకాదనీ, యావత్ ఉపాధ్యాయుల ఆత్మగౌరవ సమస్య అనీ, తక్షణం దోషుల్నిశిక్షించి ఉపాధ్యాయుల ప్రాణాలకు రక్షణ కలిగించాలని, అవిధంగా సమితిలో ప్రశాంతపరిస్థితి కాపాడాలనీ, సమితి యు. టి. యఫ్. శాఖపక్షాన ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాఘవరాజుగారు జిల్లా కలెక్టర్‌గార్కి, ముఖ్య మంత్రిగారికి విద్యామంత్రిగార్కి, ప్రతిపక్షాల నాయకులను పిటిషన్లు పంపేరు.

Visit once — Quality House

# SHIBA SPORTS

Quality is our Motto

Competitive Prices

Free delivary to the dis tination

**BRODIPET, MAIN ROAD, GUNTUR**

**THOTA SUBBA RAO**
**Propritor**

---

స్థాపితము : 1962 ఫోను నెం : 22084

## కోరుకొండ సైనిక స్కూలు ప్రవేశ పరీక్షలు

(6 వ తరగతిలోనికి మాత్రమే)

**మీ అబ్బాయి వయస్సు జూలై 2, 1979 నాటికి 10సం॥ 11సం॥ మధ్య నున్నదా?**

(అనగా పుట్టిన తేదీ 2-7-1968 పైన 1-7-1969 లోపు) అయితే వెంటనే త్వరపడండి. మీ అబ్బాయి చదువు-ఉజ్వల భవిష్యత్‌కు మధ్య తరగతి తల్లిదండ్రులకు అపూర్వ అవకాశము. గవర్నమెంటు అడ్మిషను పరీక్షలుపాసై స్కాలర్ షిప్‌తో పరీక్షలు.

షరా : షెడ్యూలుజాతుల వారికి, మాజీ సైనిక సిబ్బందివారికి ప్రత్యేక రిజర్వేషనులు. ఈ శిక్షణ విద్యుచ్ఛలో 17 సం॥లుగా ప్రసిద్ధిగాంచిన ప్రప్రథమ ఆదర్శ గురుకుల విద్యాసంస్థ.

## శ్రీ విద్యావిహార్

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

నవభారత్ గెస్టుహౌస్ వద్ద
రింగురోడ్డు, గుంటూరు-6

పట్టణ వాతావరణమునకు దూరముగా ప్రశాంత వాతావరణములో నిర్మించబడిన ఆదర్శ గురుకుల విద్యాసంస్థ
బాలబాలికలకు ఇంటిని మరిపించు హాస్టలువసతి కలదు.

శిక్షణ తరగతులు : నర్సరీనుండి **10వ తరగతి వరకు**. 7వ తరగతి, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు.
మరియు హైదరాబాద్, ఋషివాలీ పబ్లిక్‌స్కూల్సు స్కాలర్‌షిప్ పరీక్షలు, డెహరాడూన్ మిలటరీ కాలేజి ప్రవేశపరీక్షలకు.

యం.వి. పూర్ణచంద్రరావు, బి.ఎ. బి.టి.
ప్రిన్సిపాల్.

యం.వి. లక్ష్మీప్రమీలా, యం.ఎ.,బి.ఇడి.
హెడ్ మిస్ట్రెస్.

## పశ్చిమగోదావరిజిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసరు నిర్లక్ష్యవైఖరి

పశ్చిమ గోదావరి జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసరు జిల్లాలోని పెక్కు పాఠశాలలలో ఉపాధ్యాయ పోష్టులుఖాళీగా ఉన్నప్పటికి సెకండరీపోష్టులలో సదరు సెకండరీ ట్రయినీలు లేనందున బి.యి డి. ట్రయినింగు అయినవారు సెకండరీ పోష్టులో ఇష్టపడి చేద్దామన్నా వారి జాబితా పంపక ఉపేక్ష చేస్తున్నారు.

1978 ఫిబ్రవరినెలలో ఎంప్లాయిమెంటువారి ద్వారా రిక్రూట్మెంటుకు సెకండరీ పోష్టులకు సెకండరీవారిని, బి. యిడి. వారిని పరిషత్తువారు అడుగగా ఎంప్లాయిమెంటువారు సెకండరీ పోష్టుల్లో సెకండరీ వారినే పంపి, బి. యిడి. వారిని పంపలేదు. అందుచే జిల్లాలో ఖాళీలన్నీ భర్తీ అవలేదు. సెకండరీగ్రేడు పోష్టులో బి.యిడి. వారు పనిచేయుటకు ఇష్టపడినను పంపుటలేదు. కాన దీనిని పై అధికారులు గమనించి జిల్లాలో ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యను పరిష్కరించ వలసినదిగా ఆకివీడు సమితిశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ జి. రాఘవరాజు కోరుతున్నారు.

**చింతలపూడి సమితిశాఖ :** ప. గో. జిల్లా, చింతలపూడి సమితి శాఖ నూతన కౌన్సిల్ సమావేశం ప్రగడవరంలో 8-7-78 న శ్రీ పి. జోసఫ్‌గారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. వెంకటరెడ్డి సమర్పించిన నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. పిదప శ్రీ కె చంద్రశేఖరరెడ్డి (ఉపాధ్యక్షులు, జిల్లాశాఖ) పర్యవేక్షణలో శ్రీ కె. రామిరెడ్డి అధ్యక్షులుగా, శ్రీ సి. హెచ్. వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శిగా, సర్వశ్రీ పర్సా జోసఫ్, కె. గంగరాజు ఉపాధ్యక్షులుగా, సర్వశ్రీ బి. బి. టాండన్, టి. వెంకటేశ్వరరెడ్డి కార్యదర్శులుగా మరి 11 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. తర్వాత బెకెనోవర్ పాఠశాల మూడవ వెయిటేజీని వెంటనే శాంక్షన్‌చేయాలని, ప్రతి పాఠశాలకు టేబుల్ కాపీలను, నమూనా లెసన్ ప్లానులను సప్లయ్ చేయాలని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించినధరలకు తెల్లకాగితాలు, నోట్సులు సప్లైచేయాలని, మూక ఉమ్మడి బదిలీలు ఆపాలని వివిధ తీర్మానాలు చేశారు. సభకు హాజరైన వారందరికి ప్రగడవరం సెంటర్ టీచర్లు ఉచిత భోజన సదుపాయాలు కల్పించారు.

### కోట సమితి స్పెషల్ ఆఫీసర్‌తో సమన్వయ సమావేశం

9-7-78 న కోట సమితి కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ మరియు సబ్ కలెక్టర్, సమితి బి.డి.ఓ.గార్లతో యు. టి. యఫ్. రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె.తిరిపాలు, జిల్లా కార్యదర్శి శ్రీపి.అనంతం, సమితి శాఖ అధ్యక్షులు శ్రీ కె. ఆదిశేషారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ షేక్ సాబ్జాన్, ఉపాధ్యక్ష కార్యదర్శులు సర్వశ్రీ కె. సుందరరామయ్య, పి. ప్రభుదాస్, ఆర్. భాస్కరరెడ్డి, పి. ప్రభాకరరావు, బి. సుందరంగార్లతో సమన్వయ సమావేశం జరిగింది. చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి.

ఇ. ఓ. (విద్య) ప్రతి ఎస్. ఎన్. పి. సెంటర్ నుండి రు. 25/- లు లంచంగా వసూలు చేసినదాన్ని విచారించి శిక్షించెదనని సంవత్సరం క్రితం ఆర్. డి. ప్రారంభించుటకు ప్రతి ఉపాధ్యాయుని వద్ద వసూలుచేసిన రు. 5/- లు వాపస్ చేయించెదనని, మునిసిపల్ లిమిట్సును 8 కి. మీ. దూరము లోపలగల వారికి హెచ్. ఆర్. ఎ మంజూరు చేస్తామని, 1976 టి. ఎ. బిల్లులు, కంటిన్జెన్సీలకు క్రొత్త స్కేళ్ళు, అమలు జరుపుతామని, తుఫాన్ ప్రాంతాలవారికి ఒకనెల జీతం అడ్వాన్స్‌గా ఇస్తామని, పెరిగిన చెక్కొడ్యూటీ టి.ఎ డి.ఎ.ల నిస్తామని మొదలైన 60 సమస్యలు చర్చింపబడి అందులో కొన్ని అక్కడి కక్కడ పరిష్కారం చేయబడినవి. మిగిలినవాటిని జూలై మాసములోపల తప్పక పరిష్కారం చేయగలమని అధికారులు హామీనిచ్చారు.

**కోట సమితి శాఖ :** 25-6-78 న కోట సమితి శాఖ సబ్ కమిటీ సమావేశం శ్రీ కె. సుందరరామయ్యగారి అధ్యక్షతన జరిగింది. సమితి అధికారులు యు. టి. యఫ్. ఉనికిని గుర్తింపు లేకుండా చేస్తున్న ప్రయత్నాల్ని ఆ సమావేశం ఖండించింది. కావలిలో తంబళ్ళగుంట మేనేజిమెంటు అక్రమ చర్యలకు నిరసనగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు సాగిస్తున్న సమ్మెను బలపరిచింది. వెంటనే సమన్వయ సమావేశం జరపాలని, లేనిచో జూలైలో జరుగు ధర్నాలో వందలాది టీచర్లను సమీకరించాలని తీర్మానించింది. సమితిలో జరుగుతున్న అక్రమ బదిలీలను రద్దుచేయాలని, ఈ ఏడాది కూడా సమితి, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగేవరకు ఎలాంటి మూక ఉమ్మడి బదిలీలు చేయరాదనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అమలు పరచాలని ఆ సమావేశం సమితి అధికారుల్ని కోరింది.

పిదప యు.టి.యఫ్. కార్యకర్తలు సమితి స్పెషల్ ఆఫీసర్ (సబ్. కలెక్టర్) గార్ని కలసి అక్రమబదిలీలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఫలితంగా స్పెషల్ ఆఫీసర్‌గారు వాటినిపరిశీలించి సత్వరమే రద్దు చేస్తానని హామీ యివ్వడమే కాకుండా కొందరి అక్రమ బదిలీలను అక్కడి కక్కడే రద్దుచేయుట జరిగింది.

### శ్రద్ధాంజలి

కొత్తరెడ్డిపాలెం, కె. సి. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ చల్లా సీతారామిరెడ్డి 20-5-78 న కారు ప్రమాదంలో మరణించారు. వారు ఆదర్శ ఉపాధ్యాయులుగా, ఉద్యమ కార్యకర్తగా, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, మొదలైన వాటిల్లో జిల్లాలో పోటీలు నిర్వహించి బాలబాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించటానికి తీవ్ర కృషిచేసిన విద్యారంగ సేవకుడిగా పేరుపొందినవారు.

కె. సి. హైస్కూలు అభివృద్ధికి ఎంతగానో పాటుబడటమే గాక అనతికాలంలో ప్రమోషన్ వచ్చేసరికి వారు పరమపదించడం జరిగింది. వారి మరణం విద్యా రంగానికి నష్టదాయకమేగాక ఎంతో మంది స్నేహితుల్ని, ఆత్మీయుల్ని విచారసాగరంలో ముంచింది.

వారి అంతిమయాత్రలో గుంటూరుజిల్లా యు. టి. యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజిరెడ్డి, శ్రీయుతులు డి. యస్. మల్లికార్జునరావు, ఆర్. జి. కృష్ణమూర్తిగార్లు పాల్గొని తమ గాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి సానుభూతిని, గాఢ విచారాన్ని తెలియజేస్తూ శ్రీ మైనేని శ్రద్ధాంజలి ఘటించారు.

